## యూపి రైలు ప్రమాదంలో నలుగురు మృతి

02

20 మందికి పైగా తీవ్ర గాయాలు





# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : శుక్రవారం, 19 జూలై 2024


### మళ్ళీ తెరుచుకున్న రత్న భాండాగారం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన పర్యవేక్షక కమిటీ**

**స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచిన అధికారులు**



**పూరీ, జూలై 18(నిఘా న్యూస్):** పూరీ జగన్నాథుడి అమూల్య నిధి భద్రపర్చి ఉన్న రత్న భాండార్‌ను అధికారులు గురువారం మిగతా2లో..


సంపుటి: 14, సంచిక: 105, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




## మాది గ్యారెంటీలకే గ్యారెంటీ కాదు...

# రాహుల్ గ్యారెంటీ

**సోనియా, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం**

**కాంగ్రెస్ మాట ఇస్తే శిలా శాసనమని రుణమాఫీతో నిరూపించాం**

**రాష్ట్రవ్యాప్తంగా ఊరు వాడ రుణమాఫీ సంబరాలు**

- రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలతో మాటా మంతి
- లక్ష లోపు రైతులకు రుణమాఫీ చెక్కుల అందజేత
- నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ
- రుణమాఫీపై సవాల్ చేసిన నేతల రాజీనామా కోరము
- బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో 21 వేల కోట్లు మాఫీ చేయలేదు
- ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన రుణమాఫీ
- వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల రైతులతో రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, జూలై 18(నిఘా న్యూస్):** ఇప్పటి వరకు ఆ మోడల్, ఈ మోడల్ అని పలువురు చెప్పుకున్నారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీతో ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జడ్పీటీసీ సభ్యునిగా, శాసన మండలి సభ్యునిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పార్లమెంట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పని చేశానని తెలిపారు. తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈరోజు మరుపు రాని రోజని ముఖ్యమంత్రి భావోద్వేగానికి గురయ్యారు. రెండు లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా2లో..

## డిఎస్సీ వాయిదా కోరని విద్యార్థులు..!

**డీఎస్సీ వాయిదా కోరిన పిటిషన్ దారులు విద్యార్థులు కారా..!**

**అయితే డీఎస్సీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం**

**ఆగస్ట్ 28కి తదుపరి విచారణను వాయిదా వేసిన హైకోర్టు**



**హైదరాబాద్, జూలై 18(నిఘా న్యూస్):** డీఎస్సీ వాయిదా వేయాలంటూ హైకోర్టులో కేసు వేసిన పదిమందిలో ఒక్కరు కూడా డిఎస్సీ విద్యార్థులు కాదని తేలింది. వారు హైకోర్టుకు హాల్ టిక్కెట్లు అందించకపోవడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. డిఎస్సీ వాయిదాపై హైకోర్టు విచారణ జరిగింది. పదిమంది నిరుద్యోగులు పిటిషన్ దాఖలు చేశారు.నిరుద్యోగుల తరపున సీనియర్ అడ్వకేట్ రవిచందర్ వాదించారు. నోటిఫికేషన్‌కు పరీక్షకు మధ్య 4 నెలల సమయం మాత్రమే ఇచ్చారన్నారు. ఈ నాలుగు నెలల వ్యవధిలో పరీక్షను వాయిదా వేయాలని నిరుద్యోగులు అనేక ఆందోళనలు చేశారని రవిచందర్ తెలిపారు. గ్రూప్ 1 పరీక్షను కూడా ఇదే రీతిలో నిర్వహించి అభ్యర్థులను గందరగోళానికి గురి చేశారన్నారు. నిరుద్యోగులు మిగతా2లో..

## ఐపీఎస్ పీవీ సునీల్‌పై కేసు నమోదు

**రఘురామ ఫిర్యాదుతో హత్యాయత్నం కేసు**

**ఆధారాలు సమర్పించినట్లు రఘురామ వెల్లడి**



**అమరావతి, జూలై 18(నిఘా న్యూస్):** ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ పై కేసు నమోదైంది. ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఫిర్యాదు మేరకు గుంటూరు జిల్లా, నగరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో సునీల్ సీఐడీ డీజీగా పని చేశారు. అప్పుడు ఎంపీగా మిగతా2లో..

## రుణమాఫీ నిధులను.. అప్పుల పేరుతో లాక్కోవద్దు

**నిర్దేశించిన లక్ష్యం మేరకే ఉపయోగించాలి**

**రుణమాఫీపై బ్యాంకర్లతో డిప్యూటీ సిఎం భట్టి సమీక్ష**



**హైదరాబాద్,జూలై 18(నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను రుణమాఫీకే వినియోగించా లని.. ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయొద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది మిగతా2లో..



## రాష్ట్రపతికి రాసే లేఖలో... బాబాయ్ హత్య కేసును జోడించండి

**చట్టం టిడిపి వైసిపి నేతల చుట్టం కాదని హెచ్చరిక**

**జగన్ పాలనలో శాంతిభద్రతలు నిర్వీర్యం**

**రాష్ట్రంలో అరాచక శక్తులు రాజ్యమేలాయి**

**హోంమంత్రి వంగలపూడి అనిత**

**అమరావతి,జూలై 18(నిఘా న్యూస్):** సైకో జగన్ పాలనలో శాంతి భద్రతలను ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసునని హోంమంత్రి వంగల పూడి అనిత అన్నారు. కొన్ని అరాచక శక్తులు తమ ప్రభుత్వ హయాంలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని ప్రజలకు తెలుసునని అన్నారు. గత ఐదేళ్లలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలతో పాటు సాధారణ ప్రజలు కూడా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ఐదేళ్లుగా చంద్రబాబు, పవన్ వంటి నేతలకే ఇబ్బందులు ఎదురయ్యాయని మిగతా2లో..

## చంద్రబాబును హెచ్చరించిన జగన్

**హింసాత్మక ధోరణిని విడనాడాలని డిమాండ్**

**హత్యలు హత్యాచారాలు అంటూ జగన్ ఆవేదన**

**వినుకొండ హత్య పరాకాష్ట అంటూ జగన్ ట్వీట్**



**అమరావతి, జూలై 18(నిఘా న్యూస్):** రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాపోయారు. వినుకొండలో నడిరోడ్డులో జరిగిన హత్యా కండపై గురువారం ట్విట్టర్ వేదికగా జగన్ స్పందిస్తూ లా అండ్ ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదన్నారు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. వైయస్సార్‌సీపీని అణగదొక్కాలన్న కోణంలో ఈ దారుణాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కొత్త ప్రభుత్వం వచ్చి నెలన్నర రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ మిగతా2లో..

## నీట్ ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టండి

**పరీక్షా కేంద్రం, నగరాల వారిగా వివరాలు ఇవ్వండి**

**ఎన్‌ఎటిని ఆదేశించిన సుప్రీం కోర్టు**



**న్యూఢిల్లీ, జూలై 18(నిఘా న్యూస్):** నీట్‌యూజీ పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతోన్న భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు.పరీక్ష కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని ఎన్‌టీఏను ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు వాటిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. 'నీట్ యూజీ' సంబంధిత మిగతా2లో..

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

**వాతావరణ శాఖ వెల్లడి**



**హైదరాబాద్,జూలై 18(నిఘా న్యూస్):** రానున్న నాలుగు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశ ముందని వాతావరణ శాఖ వెల్లడిరచింది. దక్షిణ, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. దాని అనుబంధ ఆవర్తనం మధ్య ట్రోపోస్పియర్ వరకు విస్తరించి మిగతా2లో..

## కుక్కల దాడిపై హైకోర్టు ఆగ్రహం

**చిన్నారులపై దాడులను నియంత్రించాలని ఆదేశం**

**షెల్టర్ హోమ్‌లకు తరలించే ఆలోచన చేయాలని సూచన**

**చిన్న పిల్లలను రక్షించే మార్గాలు అన్వేషించాలని ఆదేశం**



**హైదరాబాద్ జూలై 18(నిఘా న్యూస్):** చిన్నారులపై వీధి కుక్కల దాడిపై హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చిన్నారులపై కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోర్టు ఆదేశించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్‌ఎంసీ పరిధిలో 3లక్షల 80 వేల వీధికుక్కలు ఉన్నట్లు ప్రభుత్వం మిగతా2లో..

## రుణమాఫీ కోసం... రైతుబంధు నిధుల మళ్లింపు

**ఏడు వేల కోట్లు రుణమాఫీకి మళ్లించారన్న కెటిఆర్**



**హైదరాబాద్, జూలై 18(నిఘా న్యూస్):** రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని మిగతా2లో..

# మాది గ్యారెంటీలకే గ్యారెంటీ కాదు... రాహుల్ గ్యారెంటీ

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలు, రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా రైతు వేదికల వద్దనున్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ 2002, మే 6వ తేదీన వరంగల్లో రాహుల్ గాంధీ రైతు డ్లికరేషన్ ప్రకటించారని, నాడే రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చామని గుర్తు చేశారు. 2023, సెప్టెంబరు 17వ తేదీన కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నేతల హామీ ప్రకారం, మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలా శాసనమని రుణమాఫీతో మరోసారి నిరూపణ అయిందని ముఖ్యమంత్రి అన్నారు. అరవై సంవత్సరాల ప్రజల ఆకాంక్షను గుర్తించి 2004లో కరీంనగర్ సభలో సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటుకు హామీ ఇచ్చారని, ఎక్కువ ఎంపీ సీట్లున్న ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా తీవ్రంగా నష్టపోతామని తెలిసినా ఇచ్చిన మాట మేరకు తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.మాట తప్పని,మడమ తిప్పని నాయకురాలిగా,తెలంగాణ ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టు కునేలా సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతుల అనుమతితో తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢల్లీ వెళ్లి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతామని అన్నారు. ఏ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రుణమాఫీ హామీ ఇచ్చామో అక్కడే కృతజ్ఞత సభ పెడతామని, ఆ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.



మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండుసార్లు మాట తప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీతో తొలిసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని, అయిదేళ్లలో దఫాదఫాలుగా కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని మండిపడ్డారు. రూ.లక్ష రుణమాఫీతో రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే చేశారని, మొత్తంగా పదేళ్లలో రూ.21 వేల కోట్లకు మించి రుణమాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఒకే సారి రుణమాఫీ చేయక పోవడంతో వడ్డీలు మిగిలిపోయి రైతుల అప్పులు తీరలేదన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా కేసీఆర్ ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చలేదని విమర్శించారు. తాము ఒకేదఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. తొలి విడతగా 0 నుంచి లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లను విడుదల చేశామని ముఖ్యమంత్రి వెల్లడిరచారు. రెండో విడతగా 0 నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా 0 నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆగస్టు నెల పూర్తికాక ముందే రూ.31 వేల కోట్లను రైతు రుణ ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం డిసెంబరు ఏడో తేదీనే ప్రమాణ స్వీకారంచేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన డిసెంబరు 9వ తేదీని పరిగణనలోకి తీసుకొని రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. డిసెంబరు 9న మరో పండుగ ఉందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబరు 9వ తేదీనేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023, డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

రుణమాఫీకి రేషన్ కార్డు ఉండాలనే అపోహను కొందరు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రేషన్ కార్డు అనేది కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమేనన్నారు. రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని, రుణమాఫీకి పాస్ బుక్‌నే కొలబద్ద అని ముఖ్యమంత్రి తెలిపారు.భూమి ఉండి, ఆ భూమికి పాసు బుక్ ఉండి, పాసు బుక్‌పై రుణం తీసుకుంటే దానిని మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ విషయంలో కొందరు దొంగలు చేసే దొంగ మాటలను నమ్మొద్దని, మాది మోడీ గ్యారెంటీ కాదని రాహుల్ గ్యారంటీ అని దీనిపై అవగాహన కల్పించాలని ఆయన అధికారులు, రైతు వేదికల్లోని రైతులను కోరారు. రుణమాఫీకి సంబంధించి విద్యలేని, సాంకేతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే బ్యాంకు అధికారులను సంప్రదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆ సమస్యలు పరిష్కరించి రుణమాఫీ చేయాలని తాము బ్యాంకు అధికారులను కోరామని, అందుకు వారు అంగీకరించారని, అలా అంగీకరించినందుకు బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము చేరేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు.

## చంద్రబాబును హెచ్చరించిన జగన్



(మొదటిపేజీ తరువాయి)

అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందన్నారు. నిన్నటి వినుకొండ హత్య ఘటన దీనికి పరాకాష్ట అంటూ విరుచుకు పడ్డారు. నడిరోడ్డుపై జరిగిన ఈ దారుణకాండ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో వెనకుండి ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటినీ నిర్వీర్యం చేశారన్నారు. దీంతో నేరగాళ్లు, హంతకులు చెలరేగిపోతున్నారన్నారు. అధికారం శాశ్వతం కాదని, హింసాత్మక విధానాలు వీడాలని చంద్రబాబును గట్టిగా హెచ్చరిస్తున్నానన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో ప్రత్యేక విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతల పరిస్థితులపై దృష్టిపెట్టాలని ప్రధానమంత్రి మోడీ, హోంమంత్రి మంత్రి అమిత్‌షాకి ఈ సందర్భంగా జగన్ విజ్ఞప్తి చేశారు. వైయస్సార్‌సీపీ కార్యకర్త లెవ్వరూ అధైర్యపడొద్దని అన్నిరకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వినుకొండలో టీడీపీ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన రషీద్ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## నీట్ ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

పిటిషన్‌లను జుల్కై 22న తిరిగి విచారిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల వివరాలను కనిపించకుండా చూడాలని సూచించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్–యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని సందర్భంగా స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తీవ్ర వాదనలు కొనసాగాయి. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ప్రశ్నపత్రం లీకేజీ కేవల పాట్నా, హజారీబాగ్‌లకే పరిమితమైనట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొంది. అయితే, గుజరాత్‌లో అలాంటిదేవీ జరగలేదని చెప్పలేమని అభిప్రాయపడిరది. ఈ నేపథ్యంలో పేపర్ లీక్ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా లేదా ఇతర కేంద్రాలు, దేశవ్యాప్తంగా వ్యాపించిందా అనే విషయాలు తెలిసేందుకు ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచడం కీలకమని వ్యాఖ్యానించింది. అయితే, విద్యార్థుల గోప్యత దృష్ట్యా వారి వివరాలు కనిపించకుండా ఉంచాలని తెలిపింది.

## డీఎస్సీ వాయిదా కోరని విద్యార్థులు..!

(మొదటిపేజీ తరువాయి)

ఈ నాలుగు నెలల వ్యవధిలో అనేక పరీక్షలు రాశారన్నారు. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని, జూన్ 3న టెట్ పరీక్షలు నిర్వహించారన్నారు. ప్రభుత్వం తరపున అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి వాదనలు వినిపించారు. పదిమంది కోసం 2.45 లక్షల మంది నిరుద్యోగులను బలి చేయలేమని పేర్కొన్నారు. టెట్ పరీక్షకు డీఎస్సీకి దాదాపు నాలుగు నెలల సమయం ఉందన్నారు. పరీక్షల కోసం లక్షల మంది నిరుద్యోగులు ప్రిపేర్ అయ్యారన్నారు. పిటిషన్ వేసిన పదిమంది డీఎస్సీ ఎగ్జామ్కు అప్లై చేశారా అనిహై కోర్ట్ ప్రశ్నించింది. గ్రూప్ 1 తో పాటు డిఎవో పాటు డీఎస్సీ కి అప్లై చేశారని పిటిషనర్ల తరుపు న్యాయవాది వెల్లడిరచారు. డీఎస్సీ హాల్ టికెట్లు సబ్మిట్ చేయకపోవడంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. పదిమంది పిటిషన్ వేసి ఒకరు కూడా డీఎస్సీ హాల్ టికెట్ ను ఎందుకు సబ్‌మిట్ చేయలేదని ప్రశ్నించింది. తదుపరి విచారణ ఆగస్టు 28కి హైకోర్టు వాయిదా వేసింది. అయితే డీఎస్సీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. ఆగస్ట్ ఐదుకి ముగియ నున్నాయి.

## ఐపీఎస్ పీవీ సునీల్‌పై కేసు నమోదు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న రఘురామ కృష్ణంరాజును కస్టడీకి తీసుకున్న సమయంలో కొట్టడమే కాకుండా హత్యాయత్నం చేశారని, చిత్ర హింసలు పెట్టారని ఫిర్యాదు చేశారు. దీంతో మాజీ సీఐడీ సునీల్‌తోపాటు పలువురు అధికారులపై పోలీసులు పలు సెక్షన్లకింద కేసు నమోదు చేశారు. మాజీ సీఐడీ చీఫ్ పివి సునీల్ కుమార్‌తో పాటు ఐదుగురిపై ఫిర్యాదు చేశాం. గత నెలలో చేసిన ఫిర్యాదు పై ఎఫ్ ఐ ఆర్ నమోదైంది. నా దగ్గర ఉన్న సమాచారాన్ని, ఆధారాలను ఎస్పీకి ఇవ్వటానికి వచ్చాను. ఎలాంటి ఆలస్యం లేకుండా విచారణ చేస్తామన్నారు. 307 కేసులో డీజీ స్థాయి అధికారులు, మాజీ సీఎం జగన్ ఉండటం ఇప్పటి వరకూ విచారణ జరగలేదు. హత్యాయత్నం కేసు నమోదైనప్పుడు అధికారులను సస్పెండ్ చేయాలి. ఈ కేసులో ఇప్పటి వరకూ ఇది చేయలేదు. కొద్ది రోజుల తర్వాత అయినా సస్పెండ్ చేస్తారని భావిస్తున్నాను. పీవీ సునీల్ కుమార్, ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పోల్చితే నేనే దళిత బంధువును. దళితులపై దాడి జరిగినప్పుడు నేనే స్పందించాను. వాళ్ళెప్పుడూ స్పందించిన దాఖలాలు లేవు. కేసు నమోదైన వారందరిని అరెస్ట్ చేస్తారని నమ్ముతున్నాను. డీజీ స్థాయి అధికారులు కాబట్టే అరెస్టులో జాప్యం అవుతుందని భావిస్తున్నాను. అప్పటి గుంటూరు కలెక్టర్‌ను కూడా ప్రశ్నించాలి. డాక్టర్ శ్రీకాంతే అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఎందుకు రాశాడో తేల్చాల్సి ఉంది. సాక్షిగా బోరుగడ్డ అనిల్ సంతకం తీసుకున్నారు. వీరంతా అప్పటికే సిద్ధంగా ఉన్నారంటే ఒక కుట్ర ప్రకారమే జరిగింది. నావిరీద రాజద్రోహం కేసు పెట్టారు‘ అని రఘురామ తెలిపారు. జగన్ ప్రభుత్వ హాయంలో తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్‌పై గుంటూరు ఎస్పీకి రఘురామకృష్ణంరాజు ఫిర్యాదు చేశారు. తనపై పోలీస్ కస్టడీలో జరిగిన హత్యాయత్నానికి బాధ్యులుగా సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్, ఇంటిలిజెన్స్ చీఫ్ సీతారామంజనేయులు, మాజీ సీఎం వైఎస్ జగ్మోహన్ రెడ్డి, అప్పటి సీఐడీ, అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్‌లపై కేసు నమోదైంది. తనకు అయిన గాయాలపై కోర్టుకు గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తప్పుడు నివేదిక ఇచ్చారని ఫిర్యాదు చేశారు. జగన్ రెడ్డిని విమర్శిస్తే తనను చంపేస్తానని సునీల్ కుమార్ తనను బెదిరించారని కూడా రఘురామ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు గుంటూ జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు.

## యూపి రైలు ప్రమాదంలో నలుగురు మృతి



లక్నో, జూలై 18(నిఘా న్యూస్): మరోరైలు పట్టాలు తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో చండీగఢ్–డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా దాదాపు 20 మందికి పైగా గాయపడినట్లు యూపీ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాథక్ తెలిపారు. ఈ రైలు బుధవారం రాత్రి చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగఢ్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీలోని రలాహి రైల్వే స్టేషన్‌కు కొన్ని కిలోవిరీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఒక పక్కకు ఒరిగి పోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

సమాచార మందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సవిరీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అటు అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై స్పందించారు. పరిస్థితిని సవిరీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో ఇతర రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. కనీసం 13 రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడిరచారు. కొన్ని రైళ్లను రద్దు చేశారు.

## రాష్ట్రపతికి రాసే లేఖలో... బాబాయ్ హత్య కేసును జోడించండి

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ప్రజలు ఇచ్చిన మద్దతును ఓర్చుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. రెండు పార్టీల వ్యక్తులకు అప్పీల్ చేస్తున్నా అనవసరంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు. చట్టం ఎవరికైనా ఒక్కటే టీడీపీ, వైసీపీ నేతలు గుర్తించాలని అన్నారు. పార్టీల కార్యకర్తలు సంయమనం పాటించాలని చెప్పారు. జగన్ రాష్ట్రపతికి, హోంమంత్రికి రాసే లేఖలో తన బాబాయ్ హత్య కేసు, డాక్టర్ సుధాకర్ హత్యలను ప్రస్తావించాలని అన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన కేసు సహా వివిధ ఘటనలను కూడా ప్రస్తావించాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి మారుతోందని అన్నారు. దేనికైనా సమయం వస్తుందని అన్నింటిపైన చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చంద్రబాబు సీఎం అయ్యారంటేనే శాంతిభద్రతలు అదుపులో ఉన్నట్లు అని చెప్పారు. గతంలో దిశా యాప్‌ను మగవాళ్లతోనూ డౌన్‌లోడ్ చేయించారని గుర్తుచేశారు. అత్యాచార ఘటనల నియంత్రణకు పోలీసు, విద్యాశాఖలతో స్పెషల్ డ్రైవ్ చేపడతామని అన్నారు. గతంలో నేరస్తుడు దొరికినప్పుడు వేలిముద్రలు తీసుకుని అతను ఎన్ని కేసుల్లో నిందితుడిగా ఉన్నారో ఆరా తీసేవారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## రుణమాఫీ కోసం... రైతుబందు నిధుల మళ్లింపు

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. 40 లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత కల్పించారన్నారు. 2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని, సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందని తెలిపారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్ధిదారుల సంఖ్య సుమారు 37 లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు రూ.2 లక్షల వరకు ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలన్నారు. అర్హులైన అందరికీ రైతుబంధు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## రుణమాఫీ నిధులను.. అప్పుల పేరుతో లాక్కోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

పెట్టొద్దన్నారు. కేవలం వ్యవసాయ రుణాలను మాఫీచేస్తున్నందున వాటికే జమచేయాలన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు. ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. గురువారం సాయంత్రం 11 లక్షలకు పైగా రైతులకు రూ.6 వేల కోట్లు విడుదల చేస్తున్నాం. ఈ నెలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతులకు, ఆ తర్వాత రూ.2 లక్షల వరకు రుణాలకు నిధులు విడుదల చేస్తాం అన్నారు. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో





బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2 లక్షలు కలిపి మొత్తంగా ఏ రైతూ రుణ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చేముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా నేను రైతు రుణమాఫీ గ్యారంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లాం. ఇచ్చిన మాటకు కట్టుబడి తూచా తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నాం అని అన్నారు. రూ.31వేల కోట్ల నిధులను 40లక్షల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర. కార్పొరేట్ బ్యాంకింగ్‌లోనూ ఇంతలా ఒకేసారి జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం. రైతుల తరహాలోనే బ్యాంకర్లు కూడా పండుగ చేసుకోవాలి. వ్యవసాయరంగ అభివృద్ధి కోసం భవిష్యత్తులో ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతోంది. రైతు రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని.. భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి. రుణాలు ఇచ్చే విషయంలో ఎక్కడా అశ్రద్ధ చూపొద్దు. లీడ్ బ్యాంకు పెద్దన్న పాత్ర పోషించాలని భట్టి విక్రమార్క సూచించారు.

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

ఎత్తుకు వెళ్లేకొద్ది నైరుతి దిశ వైపు వంగి ఉంది. రుతుపవన ద్రోణి ఈ రోజు కోట, గుణ, కళింగపట్నం విరీదుగా వెళ్తూ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 1.5కి.విరీ ఎత్తులో కొనసాగుతోంది. గాలి విచ్ఛిన్నతి ఈ రోజు 20 డిగ్రీల ఉత్తర అక్షాంశం గుండా సగటు సముద్ర మట్టానికి 3.1కి.విరీ నుంచి 5.8కి.విరీ ఎత్తు మధ్యలో కొనసాగుతూ ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణం వైపు వంగి ఉంది. ఈ ప్రభావంతో రాష్ట్రంలో నాలుగురోజులపాటు వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం, శుక్రవారం రాష్ట్రంలో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. గురువారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు పడే అవకాశముంది. దీంతో ఆ రెండు జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, జనగాం, సిద్ధిపేట, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముండటంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. దీంతో ఈ నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిరచింది.

## మళ్ళీ తెరుచుకున్న రత్న భాండాగారం

(మొదటిపేజీ తరువాయి)

మరోసారి తెరిచారు. 46 ఏళ్ల తర్వాత ఆదివారం తొలిసారి రత్న భాండాగారాన్ని తెరిచిన అధికారులు గురువారం మరోసారి తలుపులు తెరిచారు. రహస్య గదిని తెరిచే ముందు పర్యవేక్షక కమిటీ ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథుడి దర్శనం చేసుకున్న తర్వాతే మరోసారి రత్నభాండాగారాన్ని తెరిచారు. రహస్య గదిలో ఉన్న పెట్టెలోని ఆభరణాలను ఆలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి,ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఆభరణాలను వేరేచోటుకి తరలించనున్నారు. జగన్నాథుడి దర్శనాన్ని భక్తులు రెండు అంచెల్లో చేసుకుంటారు. కొన్నిసార్లు నాట్య మండపం దగ్గరే భక్తులను ఆపేస్తారు. మరికొన్నిసార్లు జగన్మోహనం వరకూ పంపిస్తారు. ఆ పక్కనే రత్నభాండారం ఉంది. ఇక్కడ మూడు చాంబర్లుంటాయి. మొదటి చాంబర్లో, రెగ్యులర్‌గా స్వామివారికి వినియోగించే నగలుంటాయి. ఏడాదికి ఐదుసార్లు వీటిని స్వామివారికి అలకరిస్తుంటారు. భాండార్ అధిపతి దగ్గర ఈ తాళం ఉంటుంది. రెండో చాంబర్లో తలుపుకి మూడు తాళాలుంటాయి. ఓ తాళం గజపతి మహారాజుల దగ్గర, రెండో తాళం భాండార్ అధికారి దగ్గర, మూడో తాళం కలెక్టర్ ఆఫీసులో ఉంటుంది. ఈ మూడు తాళాలతో ఒకేసారి తెరవాలి. దీనికి ప్రభుత్వ అనుమతి కావాలి 1978లో ఆఖరిసారిగా



తెరిచి లెక్కించారు. 70 రోజుల పాటూ లెక్కించి ఆ జాబితాను సిద్ధం చేశారు. అప్పటి నుంచి మూడేళ్ల కోసారి తెరవాలని అనుకున్నారు కానీ మళ్లీ తెరవలేదు. 2018లో కోర్టు, పురావస్తు శాఖ కూడా తెరవాలని చెప్పడంతో ఓ తాళం పోయిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రత్న భాండార్ 46 సంవత్సరాల తర్వాత తెరిచారు. బయట గది పర్యవేక్షణ ముగించి ఆభరణాలను అక్కడి నుంచి తీసేసి ఖాళీ చేశారు. లోపల గది తెరిచేందుకు ప్రయత్నించి ప్రయత్నించి చివరకు విరగ్గొట్టి లోనికి ప్రవేశించినట్లు సీఏవో మరోసారి గుర్తు చేశారు. అయితే ఆరోజు సమయం సరిపోవక పోవడంతో ఆభరణాల తరలింపు ప్రక్రియ చేపట్టకుండా ఆపేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మార్గదర్శకాల ప్రకారం బయట, లోపల గదుల్లో ఉన్న ఆభరణాల తరలింపు పూర్తయ్యాక,మరమ్మతుల కోసం భారత పురావస్తు శాఖకి అప్పగిస్తారు. పురావస్తు శాఖ మరమ్మతులు పూర్తి చేసిన తర్వాత, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ఆభరణాలను తిరిగి రత్నభాండాగారంలోకి చేర్చేస్తారు. జగన్నాథుడి సంపద గురించి ఆలయంలో జయవిజయుల ద్వారం పక్కన గోడపై ఓ శాసనం ఉంటుంది. 1466లో ఎన్నో దండయాత్రల తర్వాత గజపతి రాజులు అంతులేని సంపద ఆలయానికి తీసుకొచ్చారని ఆ శాసనంలో ఉంది. ఆ తర్వాత ఎందరో మహారాజులు జగన్నాథుడికి భారీ సంపదను సమకూర్చారు. ఇంకా పూరీ ఆలయంలో అనంతమైన సంపద ఉందని చెబుతూ ఎన్నో శాసనాలున్నాయి. ప్రస్తుతానికి ఆభరణాలు వేరేచోటుకి తరలించి, రత్న భాండాగారం మరమ్మతులు పూర్తయిన తర్వాత తిరిగి ఆభరణాలను అక్కడే భద్రపరచనున్నారు.

# కుక్కల దాడిపై హైకోర్టు ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొంది. వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదని తెలిపింది. రహదారులపై వ్యర్థాల వల్లే కుక్కల స్వైరవిహారం ఎక్కువైందని కోర్టు పేర్కొంది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి కోర్టు వాయిదా వేసింది. కుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. జవహర్‌నగర్‌లో కుక్కల దాడిలో సంవత్సరం న్నర బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా... వీధి కుక్కల దాడి ఘటనలను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 3.79 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని అడ్వకేట్ జనరల్ తెలిపారు. కుక్కల దాడి ఘటనలు నివారించేందుకు స్టేట్ లెవెల్ కమిటీలు ఏర్పాటు చేశామని ప్రభుత్వం వెల్లడిరచారు. హైదరాబాదులో ఆరు కేంద్రాల వద్ద కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తున్నామని హైకోర్టుకు ప్రభుత్వం తెలియ జేసింది. ఒక్కో కేంద్రం వద్ద సుమారు రోజుకు 200 కుక్కలకు స్టెరిలైజేషన్ ఉంటుందన్నారు. అయితే స్టెరిలైజేషన్ ద్వారా దాడి ఘటనలను ఎలా ఆపుతారని హైకోర్టు మరో ప్రశ్న వేసింది. షెల్టర్ హోమ్స్‌కు తరలిస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఎనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. నాగపూర్‌లో దాదాపు 90 వేల కుక్కలను షెల్టర్ హోమ్‌లో పెట్టినట్టు హైకోర్టుకు అనిమల్ వెల్ఫేర్ తరపున న్యాయవాది చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలతో అనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భేటీ అయ్యి పరిష్కారం చూపాలని ధర్మాసనం తెలిపింది. అలాగే తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు కుక్కల దాడిలో బాలుడి మృతిపై సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలిచివేసిందని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కలు దాడులు చేస్తే తక్షణం అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యా రోగ్య శాఖను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.



## ఉప్పల్ లో మొహర్రం వేడుకలు



**రామంతాపూర్, జూలై 18 (నిఘా న్యూస్):** త్యాగానికి ప్రతీక మొహర్రం అని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మొహర్రం సందర్భంగా ఓల్డ్ రామంతాపూర్, ఉప్పల్ భరత్ నగర్ లో పీర్లకు దట్టీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీర్ల పండుగ మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే పండుగని హిందూ ముస్లింలు సోదర భావంతో అత్యంత వైభవంగా జరుపుకుంటారన్నారు. ప్రేమ త్యాగం, శాంతి సందేశాన్ని తెలిపే మొహర్రం ప్రపంచ మానవాళికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోఫిక్ రఫీక్, ముస్తాక్, ఉపేందర్ రెడ్డి, నామ్ రాజీ రెడ్డి ,సతీష్ గౌడ్ తైసీన్ జంగయ్య ముత్యాల బాబు, అలీమ్ బిక్షపతి పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎస్ఐలకు సెక్టార్ ల కేటాయింపు




**ఉప్పల్, జూలై 18 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా బదిలీ పై వచ్చిన ఎస్ఐలకు సెక్టార్లను సీఐ ఎలక్షన్ రెడ్డి కేటాయించారు. క్రైమ్ రఘురాముడు, సెక్టార్– 1 బుగ్గయ్య, వెంకట్ రెడ్డి నగర్, సెక్టార్– 2 మాధవరెడ్డి రామంతపూర్, సెక్టార్– 3 భగాయత్ కోటేశ్వరరావు, సెక్టార్–4 చిరంజీవి, స్వరూప్ నగర్, సెక్టార్ –5 మధు చిల్కా నగర్, సెక్టార్–6 నరేందర్, ఉప్పల్ క్రికెట్ స్టేడియం ప్రాంతాలను కేటాయించారు. ఈ సందర్భంగా సిఐ ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో సమన్వయంతో మెలగాలని సూచించారు.

## ఘనంగా రుణమాఫీ సంబరాలు



**కారేపల్లి, జూలై 18 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా రైతు రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని కారేపల్లి కాంగ్రెస్ పార్టీ మహిళ ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల గురువారం అన్నారు. రుణమాఫీ ప్రక్రియలో భాగంగా లక్ష రూపాయల లోపు రైతులకు రుణమాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. రైతు వేడుకల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్మల తెలిపారు.

## రేలకాయలపల్లిలో పడకేసిన పారిశుధ్యం



**కారేపల్లి, జూలై 18 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోనే రేలకాయలపల్లి గ్రామ పంచాయతీలో పారిశుధ్యం పడకేసింది. గ్రామంలో సైడ్ కాలువలు లేకపోవడంతో వర్షం నీరురోడ్డు మీద నిలిచి తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తుంది. దీంతో చెత్తా చెదారంతో రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. వర్షాకాలం పారిశుధ్య లోపంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరారు.

## దురలవాట్లకు దూరంగా ఉండాలి

### శంషాబాద్ ఇన్స్పెక్టర్




**శంషాబాద్, జూలై 18 (నిఘా న్యూస్):** మత్తుకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని శంషాబాద్ ఇన్ఫెక్టర్ అన్నారు. శంషాబాద్ పోలీస్ పరిధి పెద్ద షాపూర్ లోని పీఎన్ఆర్ ఫార్మసీ కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఇందులో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ తమ జీవితం బంగారు మయం కావాలని తమ తల్లిదండ్రులు ఎన్నో కళలు కంటారని,వారి కళలను నిజం చేయాల్సిన బాధ్యత మీ పై ఉందన్నారు.కావున డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే తమ జీవితం నాశనమవు తుందన్నారు.డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణకు చర్యలు చేపట్టండి



## జల్పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్ష

**పహాడీషరీఫ్, జూలై 18 (నిఘా న్యూస్):** డెంగ్యూ ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలని జల్పల్లి మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. డెంగ్యూ నివారణ చర్యలో భాగంగా జల్పల్లి మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారుల అలసత్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు డెంగ్యూ బారిన పడకుండా నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అధికారుల అలసత్యం మీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా శానిటేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డెంగ్యూని అరికట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అనంతరం సబితా రెడ్డి మాట్లాడుతూ ఎవరికి వారు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. దోమ కాటుకు గురికాకుండా దోమ తెరలను వాడుకోవాలని అన్నారు. దోమల నివారణకు ప్రతి వార్డులో తప్పనిసరిగా ఫాగింగ్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్లా సాది, కమిషనర్ వాణి రెడ్డి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, శానిటేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయల మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**ఖమ్మం, జులై 18 (నిఘా న్యూస్):** సీపీఐ(ఎం.ఎల్ మాస్ లైన్)కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, కేంద్ర కమీటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీనియర్ నేత రాయల చంద్రశేఖర్ అకాల మరణం పట్ల మాజీ బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత,ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాల కోసం అలుపెరగని పోరాటం చేసిన కమ్యూనిస్ట్ గా రాయల చంద్రశేఖర్ చెరగని ముద్ర వేశారన్నారు. ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజి ఎన్ ఆర్ కాలేజీలో ఆయన విద్యార్థి సంఘం ప్యానెల్ లో జాయింట్ సెక్రెటరీ గా,కూలీ సంఘం నాయకుడిగా,అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారన్నారు.రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ సంయుక్త కిసాన్ మోర్చా ఆలిండియా జనరల్ కౌన్సిల్ మెంబర్ గా, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా పని చేశారన్నారు.రాయల అనేక సమస్యలు ఎదుర్కొన్నప్పటి కి ప్రజల పక్షాన పోరాడారు అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, కేంద్ర కమీటీ సభ్యులు గా చివరి వరకు తాను నమ్మిన సిద్ధాంతాలకు, అంకిత భావంతో పనిచేసిన నేత రాయల చంద్రశేఖర్ అని నామ పేర్కొన్నారు. రాయల చంద్రశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.

# ఇల్లందు వాసికి నాయి బ్రాహ్మణ పురస్కారం



**ఇల్లందు, జూలై 18 (నిఘా న్యూస్):** మహబూబాబాద్ లో జరిగిన నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (నోపా) ఆధ్వర్యంలో నిర్వహించిన నాయి బ్రాహ్మణ ప్రతిభ పురస్కారాలను ఇల్లందుకు చెందిన పెటుగడ్డి ధనంజయ్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ధనుంజయ్ మాట్లాడుతూ ధనుష్ హెయిర్ స్టైల్ నిర్వాహకుడిగా వృత్తి నిర్వహిస్తూ లాయర్ కావాలన్న తన కలను సాకారం చేసుకున్నానని అన్నారు. నా కలను సాకారం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తదుపరి ఇల్లందుకు చెందిన సారంపల్లి మేఘన బీటెక్ పూర్తి చేసి మంచి ఉత్తీర్ణత సాధించి ఉద్యోగరీత్యా హైదరాబాదులో కోచింగ్ వెళ్తున్నటువంటి ఈమెకు, సారంపల్లి భవానిత ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని నర్సింగ్ కోచింగ్ తీసుకుంటున్నటువంటి వీరి ఇరువురుకి నోపా అన్ని విధాలుగా అండగా ఉంటుందని. వారి తల్లి సారంపల్లి జ్యోతి కి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు ముత్యాల లక్ష్మణ్ సలహాదారులు నడిగోటి కోటయ్య కంది సదానందం కమిటీ సభ్యులు ముత్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ నగర్ లో నాకాబంది



**ఇల్లందు, జూలై 18 (నిఘా న్యూస్):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం ఇల్లందు డిఎస్పి ఆధ్వర్యంలో ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ. కుమారారం ఎస్ఐ. పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్పెషల్ పోలీస్ తో కలసి గురువారం ఉదయం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు ఇల్లందు మండలంలోని అజాతనగర్ కాలనీలో నాకాబంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆజాద్ నగర్ కాలనీలో తనిఖీలు నిర్వహించారు.50 వాహనాలను కొత్త వ్యక్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కొత్త వ్యక్తులు అనుమానితుల గురించి సమాచారం ఇవ్వాలన్నారు.అలాగే మాదక ద్రవ్యాలు, గుట్కా సారాయిపై ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతా యన్నారు. కొత్త చట్టాల పైన అవగాహన కల్పిస్తూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడపరాదన్నారు. అలాగే నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. యువత గంజాయి. ఆల్కహాల్ కు బానిస కాకుండా చక్కగా పనులు చేసుకుని భార్య పిల్లలతో సంతోషంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ.కొమరారం ఎస్ఐ.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమంపై అసెంబ్లీలో చర్చించాలి

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**హన్మకొండ, జూలై 18 (నిఘా న్యూస్):** దళిత గిరిజనుల సంక్షేమం,అభివృద్ధి రక్షణపై అసెంబ్లీలో చర్చించాలని, అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని వెంటనె అమలు చెసి ఎన్నికల హామిని నిలబెట్టు కొవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం హన్మకొండలో శంకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిపెస్టోలో హామి ఇచ్చారని గుర్తు చేశారు. గత బిఅర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని 12 లక్షలకు పెంచి అమలు చెస్తామన్న హామీ హామీగానే మిగిలిపొయిందన్నారు. అంబేద్కర్ ఆభయ హస్తం పథకానికి మార్గదర్శకాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ లను 18 శాతం పెంచుతామని,ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను విభజించి ఎస్సీ, ఎస్టీ ల ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చెస్తామనె హామీని నిలబట్టుకొవాలని ఎస్సీ, ఎస్టీల పై పెరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు చర్యలు తీసుకొవాలని శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యం, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్యను కలిసి వారిని సన్మానించారు.
*–ఇల్లందు, జూలై 18 (నిఘా న్యూస్):*

## మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు సన్మానం

### మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జయప్రకాష్



**అలంపూర్, జూలై 18 (నిఘా న్యూస్):** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏ ఐ సి సి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ను శాంతినగర్ లోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ ఆర్ పి జయప్రకాష్ ఘనంగా సన్మానించారు. బొకే ఇచ్చి శాలువా కప్పి, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఆశాలకు ఫిక్సిడ్ వేతనం 18 వెల్ రూపాయలు ప్రతి నెల ఇవ్వాలని ఆయనకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశాలు సుజాత, మంజుల, జయంతి, మహాలక్ష్మి రేణుక, సావిత్రి తదితరులు ఉన్నారు.

## దోమల నివారణపై అవగాహన



**కూకట్ పల్లి, జులై 18 (నిఘా న్యూస్):** దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై యు సి డి, ప్రాజెక్ట్ అధికారి ఇంద్రసేన ఆధ్వర్యంలో గురువారం కూకట్పల్లిలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. పరిసరాలు శు భ్రంగా ఉంచుకోవాలని, డెంగ్యూ జ్వరానికి కారణమైన దోమలు ఇళ్లల్లోనే పెరుగుతాయని, నీటిని నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేసారు. నీటి నిల్వ ఉండే డ్రమ్ములు సిమెంటు తొట్టిలు, కుండలు, కూలర్లు, పూలకుండీలా క్రింది ప్లేట్లు, నల్ల గుంతల్లో నీటిని పూర్తిగా తొలగించి శుభ్రపరచాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ సుజాత, ఆర్పీలు హాజరైనారు.

## అన్నపూర్ణ సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం



**వేములవాడ, జులై 18 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా పేదలకు,భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ట్రస్టు నిర్వాహకులు తోట రాజేష్, మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించేందుకు మరిన్ని సేవా కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని తాము నిర్వహించే ట్రస్టు నెంబర్ 8919376459 ను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎదండి రాజు, గుమ్మడి కుమార్, బోనాల రమేష్, తోట రాము, వేముల సతీష్, తోట శ్రీధర్ తోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ చెట్లను తొలగించాలని విజ్ఞప్తి



**వేములవాడ, జులై 18 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్రజలకు హాని కలిగించే విధంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న కోనో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు సిపిఐ కార్యవర్గ సభ్యులు కదారి రాములు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. అంతే కాకుండా పట్టణంలోని నాలుగో వార్డ్ లో వీధిలైట్లు రావడం లేదని, డ్రైనేజీ నిర్మాణాలు కూలిపోయాయని వాటిని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరేపు క్రాంతి,తాళ్లపల్లి నాగరాజు పాల్గొన్నారు.

## బొల్లి రాజును పరామర్శించిన మడత వెంకట్ గౌడ్



**ఇల్లందు, జూలై 18 (నిఘా న్యూస్):** ఖమ్మం పట్టణంలోని గణేష్ చెస్ట్ ఆస్పత్రిలో ఇల్లందుకు చెందిన బొల్లి రాజు చికిత్స పొందుతున్న విషయం తెలియగానే ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని ఆస్పత్రి వైద్యులకు మెరుగైన వైద్యాన్ని అందించవలసిందిగా కోరారు.

## సాయి ఆలయంలో అన్నదానం



**గోల్నాక, జూలై 18 (నిఘా న్యూస్):** గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ కోశాధికారి సంతోష్, కార్యదర్శి శ్రీనివాస్ , మేనేజర్ గోవింద్ రాజ్ నారాయణ ముదిరాజ్, అంజలి దేవి, సర్వేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ కోశాధికారి సంతోష్ మాట్లాడుతూ గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ లో ప్రతి గురువారం మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకునే వారు, దేవాలయ కమిటీని సంప్రదించాలని ఆయన కోరారు.

## రాయలకు ఎంపీ రఘురాం రెడ్డి నివాళి



**ఖమ్మం, జులై 18 (నిఘా న్యూస్):** సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నేత, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ గురువారం హఠాన్మరణం చెందగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నివాళులర్పించారు. రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరితో కలిసి నగరంలోని ఆ పార్టీ కార్యాలయానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి ఆయన సేవలను స్మరించుకున్నారు. రైతుల పక్షాన,పీడిత ప్రజల పక్షాన పోరాటాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మానుకొండ రాధాకిశోర్, కొప్పుల చంద్రశేఖర్ రావు, దీపక్ చౌదరి, ఎండీ. ముస్తఫా, మిక్కిలినేని నరేందర్, కిషన్ రావు, పుసునూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ కోసం వినియోగదారుల పాట్లు



**అల్లూరి జిల్లా, జూలై 18 (నిఘా న్యూస్):** అల్లూరి జిల్లా చింతపల్లి జీసీసీ కార్యాలయంలోని గ్యాస్ ఆఫీస్ ఎదుట ఈ కేవైసీ కోసం గ్యాస్ వినియోగదారులు బారులు తీరారు ప్రభుత్వం గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించడంతో గ్యాస్ కార్యాలయం వద్దకు అధిక సంఖ్యలో మహిళలు చేరుకొని లైన్లో నిలబడ్డారు. దూర ప్రాంతాల నుంచి వస్తున్న వినియోగదారులు ఇబ్బంది పడుతున్నామని స్థానిక సచివాలయం కార్యాలయాల్లో ఈ కేవైసీ నమోదు కి ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు.

# మూలపేటలో మినీ విమానాశ్రయం.. శ్రీకాకుళం జిల్లా ప్రగతికి బాటలు

- ఏడాదిలో కే ఆర్ స్టేడియం పనులు పూర్తి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి



**శ్రీకాకుళం, జూలై 18 (నిఘా న్యూస్):** పక్కా ప్రణాళికతో జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. జిల్లాలోని గ్రామాలన్నింటినీ ఐదేళ్ల వ్యవధిలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి స్వయం సమృద్ధిని సాధించే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి స్టేడియం పునః నిర్మాణ పనులను ఆయన స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి గురువారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ తో కలసి కొద్దిసేపు ఆర్ అండ్ బి, క్రీడా శాఖ, కాంట్రాక్టర్ లతో సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏళ్ల తరబడి రెండు ప్రధాన (స్టేడియం, శ్రీకాకుళం - ఆమదాలవలస రహదారి) సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయోనని గత ప్రభుత్వం మీద నమ్మకం లేక జిల్లా ప్రజానీకం దేవుడి మీద భారం వేసిందని, ఇప్పుడు వారి ఆశలు నెరవేరే రోజు వచ్చిందని అన్నారు. స్టేడియం పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్ కి రెండేళ్ల సమయం ఉన్నపటికీ తొమ్మిది నెలల్లో పూర్తి చేయాలని కోరామని, ఏడాదిలోపే పూర్తి చేసి ఇస్తామని అధికారుల సమక్షంలో హామీ లభించిందని అలాగే శ్రీకాకుళం - ఆమదాల వలస రహదారికి అత్యవసరంగా రూ.కోటి నిధులు ఇచ్చామని కొత్త రోడ్డు జంక్షన్ నుంచి వాకలవలస వరకూ యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతామన్నారు. రహదారులే ప్రగతికి బాటలు అని, ప్రతీ వారం ఈ రెండు పనులపై సమీక్ష చేస్తామని చెప్పారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా పని చేస్తున్నామని గత ఐదేళ్లలో వంశధార నుంచి చుక్క నీరు పలాస, వజ్రపు కొత్తూరకు ఇవ్వలేక పోయారని, సిఎం చంద్రబాబు సారథ్యంలో మేము వచ్చీ రాగానే రూ.90 లక్షలతో 1.70 లక్షల ఎకరాలకు నీరివ్వడం ఎంతో తృప్తినిచ్చిందని చెప్పారు. తొమ్మిది శాఖలు నిర్వహిస్తున్న మంత్రిగా జిల్లా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని మూలపేట పోర్టు పూర్తి చేసి, అక్కడే మినీ ఎయిర్పోర్ట్ నిర్మిస్తామని అన్నారు. ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, కొత్త గిడ్డంగులు నిర్మిస్తామని, మూలపేటలో రైతులు, జిల్లాలోని మత్స్య కారుల సమస్యలు పరిష్కరించి, వలసలు నివారిస్తామని వివరించారు. జిల్లా తలసరి ఆదాయాన్ని పెంచి, రాష్ట్రంలో నెంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, డిఎస్డిఓ బి.శ్రీధర్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# మైనారిటీలకు గ్రూప్-2 లో ఉచిత మాక్ టెస్ట్

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా



**కారేపల్లి, జులై 18 (నిఘా న్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-2 పరీక్షకు దరఖాస్తు చేసుకున్న మైనారిటీ అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడి సర్కిల్ వారు నిర్వహిస్తున్న ఉచిత మాక్ టెస్ట్ లను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు) గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులకు ఆన్లైన్ ద్వారా ఈ మాక్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది అని హైదరాబాద్ లోగల స్థానికులకు ఆఫ్లైన్ ద్వారా ఈ మాక్ టెస్ట్ నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ లోపు తమ జిల్లాలో గల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయాల్లో తమ మెయిల్ ఐడి, మొబైల్ నెంబరును అందించి ఆన్లైన్ లింక్ పొందాలని తెలిపారు. ఆగస్టు ఒకటి, రెండవ తేదీలల్లో మాక్ టెస్ట్ లు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9000255330 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

### ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్



**అంబర్ పేట్, జూలై 18 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం హర్షణీయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్ అన్నారు. మొదటి విడతగా లక్షలోపు రుణం ఉన్న రైతులకు ప్రభుత్వం రుణ విముక్తిని కల్పించిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి రెండుసార్లు మాట తప్పిందని ఆయన మండిపడ్డారు. మే 6 2023 న వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభలో లక్షలాదిమంది రైతుల సమక్షంలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. సెప్టెంబర్ 17,2023 న తుక్కుగూడ లో జరిగిన బహిరంగ సభలో పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించారని, రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఆనాడే సోనియాగాంధీ రైతులకు మాట ఇచ్చారని ఆయన తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతులకు 6,098 కోట్ల రూపాయలను రుణమాఫీ ఖాతాలో జమ చేసిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే శిలా శాసనమని మరోసారి రుజువైందని ఆయన తెలిపారు. ఒకేసారి రుణమాఫీ చేయడం చరిత్రలోనే మొదటిసారిని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతుల తరఫున కట్టెల సుభాష్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, ఎంపీ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# తూప్రాన్ లో రైతు రుణమాఫీ సంబరాలు



**తూప్రాన్, జూలై 18 (నిఘా న్యూస్):** రైతు నేస్తం ద్వారా రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని గుండ్రెడీపల్లి రైతు వేదికలోని ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగానికి ఏకకాలంలో ఆరు వేల కోట్ల రూపాయల రుణ మాఫీ ఒక దఫాలో చేయడం జరుగుతుందని ఈ కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేయడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రుణమాఫీ కార్యక్రమాన్ని ఏకకాలంలో రెండు లక్షల వరకు మాఫీ చేయడం చిరస్మరణీ యమని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారంటీలను పూర్తి చేశామని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించగా కాంగ్రెస్ ముఖ్య నాయకులు వీక్షించారు. ఈ రుణమాఫీ సందర్భంగా గుండ్రెడ్డిపల్లి గ్రామంలో ర్యాలీగా వెళుతూ జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ నినాదాలు చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు రుణమాఫీ సమావేశంలో కాంగ్రెస్ తూప్రాన్ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ, కౌన్సిలర్లు పల్లెర్ల రవీంద్ర గుప్తా, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జింక మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి జయరాములు, వ్యవసాయ శాఖ అధికారులు, గంగుమల్లు, సింధు, సంతోష్, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కార్గో ప్యాసింజర్ రవాణాతో ఆర్థిక అభివృద్ధి

### కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్




**హైదరాబాద్, జూలై 18 (నిఘా న్యూస్):** స్టేక్‌హోల్డర్స్ కాన్ఫరెన్స్‌లో జలమార్గాల సామర్థ్యాన్ని ప్రారంభించే లక్ష్యంతో ప్రధాన కార్యక్రమాలను కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ పోర్ట్స్, షిప్పింగ్, వాటర్‌వేస్ మంత్రిత్వ శాఖ(ఎంఓపిఎస్డబ్ల్యు), భారత ప్రభుత్వ నోడల్ ఏజెన్సీ, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐడబ్ల్యూఏఐ) నిర్వహించిన స్టేక్‌హోల్డర్స్ కాన్ఫరెన్స్ ఇంటరాక్టివ్ సెషన్‌లో ప్రకటించినట్లు గురువారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ జలమార్గాలు అత్యంత పొదుపుగా, స్థిరమైన, సమర్థవంతమైన రవాణా మార్గం అన్నారు. అత్యంత ప్రజాదరణ పొందిన ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో సమర్థవంతమైన రవాణా విధానాన్ని అభివృద్ధి చేయడానికి ఆచరణీయ ప్రత్యామ్నాయంగా దేశంలోని అంతర్గత జలమార్గాలకు ఎల్లప్పుడూ అగ్ర ప్రాధాన్యత నిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగాలాండ్ సీఎం నీఫియు రియో, డిప్యూటీ సీఎం యంతుంగో పాటన్ పాల్గొన్నారు.

## మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**రామంతాపూర్, జూలై 18 (నిఘా న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట నిలుపుకొని గురువారం సచివాలయంలో మొదటి విడత రైతు రుణమాఫీని విడుదల చేయడం పట్ల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా నెరవేరుస్తుందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో నగదును జమ చేశారని, 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6098 కోట్లు జమ చేసే రైతుల కుటుంబాల్లో ఆనందం నింపారని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, నూతన ఆర్టీసీ బస్సుల కొనుగోలు, గ్రామ పంచాయతీ మల్టి పర్పస్ కార్మికుల పెండింగ్ వేతనాలు, ఉద్యోగుల పదవీ విరమణలు, అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షల రూపాయలు, ఆయాలకు ఒక లక్ష రూపాయలు ఇచ్చి పదవీ విరమణ ఇవ్వడం, నిరుద్యోగులు ఎదురుచూస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల (జాబ్ క్యాలండర్) కు రేయింబవళ్ళు శక్తి వంచన లేకుండా ప్రజా పాలన చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ



**మేడిపల్లి, జూలై 18 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బ్యాంకు కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేవాలయం మన కార్పొరేషన్ లోనే గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని, ఇక్కడ ప్రతిష్ఠించిన పోచమ్మ తల్లి ఆశీస్సులతో కార్పొరేషన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన పీర్జాదిగూడ గ్రామ పెద్దలకు, గుడి కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తజనులు పాల్గొన్నారు.

# మినీ విమానాశ్రయం ఏర్పాటుపై ఆందోళన

- ఇప్పటికే పోర్టు,రైలు మార్గం, రోడ్డు నిర్మాణాలకు భూసేకరణ?
- ఇప్పుడు ఎక్కడి భూములు సేకరిస్తారోనని ఆందోళన




**శ్రీకాకుళం, జూలై 18 (నిఘా న్యూస్):** సంతబొమ్మాళి మండలం మూలపేట ప్రాంతంలో మినీ విమానాశ్రయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి నాలుగు మినీ విమానాశ్రయాలు కావాలని కోరడంతో కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ట్వీట్ చేసారు.అందులో శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.ఇప్పటికే మూలపేటలో పోర్టు నిర్మాణం జరుగుతుండగా,ఇప్పుడు మినీ విమానాశ్రయం జత కానుంది.శ్రీకాకుళం జిల్లాను రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందు వరసలో ఉంచుతామని కింజరాపు కుటుంబం నాటి నుండి చెపుతున్న మాటకు ఆచరణ దాల్చే అవకాశం కనిపిస్తోంది.కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు ఉండడంతో వేగంగా ఆచరణలోకి రావచ్చునే చర్చలు ఊపందుకున్నాయి.పోర్టు నిర్మాణం తోపాటు రైలు మార్గం, రోడ్డు నిర్మాణాలకు భారీగా భూములు సేకరించిన విషయం తెలిసిందే.ఇప్పుడు మినీ విమానాశ్రయం కోసం ఎక్కడ ఎన్ని ఎకరాలు భూమి సేకరిస్తారో అనే ఆందోళన స్థానికుల్లో నెలకొంది. జిల్లాలో సుదీర్ఘ తీర ప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేస్తుంది. బహుళార్ధ సాధక ప్రాజెక్టుల రూపకల్పనకు యోచిస్తోంది.ఇటీవల భోగాపురం విమానాశ్రయం పనులు పరిశీలనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భోగాపురం నుండి మూలపేట వరకు ఆరు వరసల కోస్టల్ కారిడార్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. జాతీయ రహదారికి కోస్టల్ కారిడార్ కు మధ్య అనుసంధానంగా రహదారులు ఏర్పాటు చేయడం ద్వారా పారిశ్రామికీకరణ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.విశాఖపట్నం నుంచి మూలపేట వరకు సీడ్ యాక్సెస్ రహదారిగా అభివృద్ధి చేయడంతో పర్యాటక రంగం, చేపల ఎగుమతులు, శీతల గిడ్డంగులు ఏర్పాటు జరుగుతాయని తెలిపారు.ఈ నేపథ్యంలో మూలపేటలో మినీ విమానాశ్రయంకు సంబంధించి మరి కొద్ది రోజుల్లో పూర్తి స్పష్టత రానుంది. గత వైసిపి ప్రభుత్వం మూలపేటలో పోర్టు నిర్మాణాన్ని ప్రారంభించి పనులు శరవేగంగా ప్రారంభించింది. ఇందుకోసం మొదట దశలో 1010 ఎకరాలకు సేకరించారు.అందులో ఉప్పు భూములు 235 ఎకరాలు, అటవీ భూములు మూడు ఎకరాలు,రెవిన్యూ భూములు 267 ఎకరాలు, జీరాయితీ భూములు 320 ఎకరాలు,గ్రామకంఠంతో కలిపి ఇతరత్రా భూములు 185 ఎకరాలకు సేకరించింది. మూలపేట,విష్ణుచక్రం గ్రామాలను తరలించేందుకు నౌపడ వద్ద ఆర్ అండ్ ఆర్ సిద్ధం చేసి చర్యలు చేపట్టారు.ఆ పనులన్నీ శరవేగంగా కొలిక్కి రావడం,అంతలో ప్రభుత్వం మారిపోవడంతో మూలపేట పోర్టు నిర్మాణంపై ప్రజల్లో అనేక అనుమానాలు రేకెత్తాయి. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అదే వేగంతో పనులను చేపడుతుంది.తాజాగా మూలపేటలో మినీ విమానాశ్రయం నిర్మిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు శ్రీకాకుళం నియోజక వర్గంలో జరిగిన ఒక కార్యక్రమంలో గురువారం ప్రకటించడంతో స్థానికుల్లో కొందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరికొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పోర్టు నిర్మాణంతో మూలపేట, విష్ణుచక్రం గ్రామాల ప్రజలు భూములతో పాటు తమ జీవనాధారమైన చేపలు పెంపకం, చేపల వేట,ఉప్పు ఉత్పత్తి,జీడి మామిడి,సరుగుడు చెట్లు పెంపకం వంటి పనులు కోల్పోయి జీవన భృతి పోగొట్టుకున్నారు.ఆ భూముల్లో ఎర్త్ లెవలింగ్ పనులు కూడా జరిగిపోయాయి. అంతే కాకుండా సీడ్ యాక్సిస్ రోడ్డుకి భూసేకరణ చేసి నిర్మాణ పనులు కూడా చేపట్టారు. మరోవైపు రైలు మార్గం కోసం భూసేకరణ చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా ప్రకటించిన మినీ విమానాశ్రయం మూలపేటకు సమీపంలో నిర్మిస్తామని చెప్పడంతో ఎక్కడ నిర్మిస్తారు.ఎవరి భూములను సేకరిస్తారనే ఆందోళన పరిసర ప్రాంత ప్రజల్లో నెలకొంది. నౌపడ పరిసర ప్రాంతాల్లో సుమారు అయిదు వేల ఎకరాలు ఉప్పు భూములు ఉన్నాయి.అలాగే తంపర భూములు ఉన్నాయి. ఇప్పటికే మండలంలో కాకరాపల్లి పవర్ ప్లాంట్ పేరుతో వేలాది ఎకరాలు సేకరించి ఈస్ట్ కోస్ట్ థర్మల్ పవర్ ప్లాంట్ ను తీసుకువచ్చారు. మినీ విమానాశ్రయం నిర్మాణం చెపడితే ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వీటన్నింటిపై ఈ ప్రాంతంలో ఆసక్తికరమైన చర్చలు కొనసాగుతున్నాయి. సంతబొమ్మాళి తోపాటు టెక్కలి నియోజకవర్గంలో ప్రజలు విభిన్నాభిప్రాయాలతో రసవత్తరమైన చర్చ కొనసాగుతుంది. ఇదంతా రియలెస్టేట్ స్టంటేనని, భూముల ధరలు విపరీతంగా పెరగడానికేనని కొందరు చెపుతుండగా, ఈ ప్రాజెక్టు నిర్మాణంతో అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మరికొందరు చర్చించు కుంటున్నారు.

# దేవాలయాల వద్ద బోనాల పండగకు ఏర్పాట్లు చేయండి

## డీసీకి విజ్ఞప్తి చేసిన బిజెపి నేతలు



**ఉప్పల్, జూలై 18 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోచమ్మ, మహంకాళి అమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని గురువారం డివిజన్ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుని కలిసి డివిజన్లోని దేవాలయాల వద్ద సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ డివిజన్లోని మాల్ మైసమ్మ, పోచమ్మ, మహంకాళి దేవాలయాల పరిసర పరిధిలో ఉన్న సమస్యలపై బోనాల ఉత్సవాల ఏర్పాట్లు పై చర్యలు తీసుకోవాలని డివిజన్ లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు అలాగే మట్టి కుప్పల విషయాల్లో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గౌరిగి కృష్ణ, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, రావుల బాలకృష్ణ గౌడ్, ఏళ్లగొని ప్రకాష్ గౌడ్, తీగ విఠల్ రావు, వర్కల రాజేందర్ గౌడ్, దువ్వల రమేష్ సోమేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నివారణకు చర్యలు




**అనకాపల్లి, జూలై 18 (నిఘా న్యూస్):** కుష్టి వ్యాధి చాప కింద నీరులా వ్యాపిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాధిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లాలో ఈనెల 18 నుంచి వచ్చే నెల రెండు వరకు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని కుష్టు,టీబి ఎయిడ్స్ నివారణ విభాగం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే దీనిని అరికట్టడంతో పాటు వైకల్యం సోకకుండా చూడవచ్చునని ప్రచారం చేశారు.

# హెల్మెట్ పై అవగాహన కోసం ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్



**శ్రీకాళహస్తి, జూలై 18 (నిఘా న్యూస్):** వాహన దారులు హెల్మెట్ తప్పక ధరించి వాహనాలు నడపాలని తెలిపిన 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్. హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం శ్రీకాళహస్తి కోర్ట్ ఆవరణ నుండి పెళ్లి మండపం వరకు హెల్మెట్ తప్పక వాడాలనే అవగాహన కార్యక్రమ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి ప్రారంభించారు. అనంతం అనంతరం న్యాయమూర్తులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారులు తప్పక హెల్మెట్ వాడాలని, ఏమైనా ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా తలభాగం దెబ్బతిని ప్రాణాలు పోయే అవకాశాలు ఉంటాయి, కావున హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి త్వరతగతిన తప్పించుకోవచ్చని తెలిపారు.

# కంగ్టి లో రైతు రుణమాఫీ సంబరాలు



**కంగ్టి, జూలై 17 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం గురువారం రైతన్నల కోసం అమలు చేసిన లక్ష రుణమాఫీని కంగ్టి మండలంలోని తడ్కల్ గ్రామంలో రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సంబరాల్లో రైతులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆనతరం కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల భారం తగ్గించే విధంగా రుణమాఫీ ప్రక్రియ ని లక్ష రూపాయల మాఫీతో మొదలు పెట్టారని అలాగే ఆగస్టు 15 లోపు మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని అన్నారు. కొంత మంది నాయకులు రుణమాఫీ చేస్తే తమ పదవి నుండి రాజీనామా చేస్తానని ఇచ్చిన ఛాలెంజ్ ని మర్చిపోకుండా రాజీనామాకు సిద్ధంగా ఉండాలని అన్నారు. మాన ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నం పండించే అన్నదాత ని కాపాడుకొని తీరుతామని అన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్ చారి, కాంగ్రెస్ పార్టీ కంగ్టి మండల అధ్యక్షులు మల్లారెడ్డి, పి ఎ సి ఎస్ సి చేర్మన్ మారుతి రెడ్డి సీనియర్ నాయకులు మహీపతి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కుపెందర్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సకల సౌకర్యాలు కల్పిస్తా



## మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, జూలై 18 (నిఘా న్యూస్):** ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అచ్చన్నాయుడు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ లతో కలసి గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి వాతావరణం మారాలని,అందుకు అవసరమైన నిధులు తీసుకువస్తామన్నారు. ఆసుపత్రిలో లిఫ్ట్ లేకపోతే పేషెంట్లను ఎలా తీసుకు వస్తారన్నారు. ఆసుపత్రిలో 15 లక్షల రూపాయల నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ లిఫ్ట్ బాగు చేయలేదన్నారు. అందులో నిధులతో తక్షణమే లిఫ్ట్ బాగు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ షకీలాను ఆదేశించారు.చిన్న చిన్న అత్యవసరమైన పనులు ఏమైనా ఉంటే చేయించిన అనంతరం అనుమతి తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆదర్శ ఆసుపత్రిగా తీర్చి దిద్దడానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలన్నారు. 930 పడకలకు ఆసుపత్రిలో సరిపడ స్థలం ఉన్నది లేనిది మంత్రి అడిగి తెలుసుకున్నారు. సరిపోకపోతే తెలియజేయాలని మంత్రి చెప్పగా సరిపోతుందని సూపరింటెండెంట్ వివరించారు. 71 ఖాళీలు ఉన్నాయని సూపరింటెండెంట్ చెప్పగా ఏ ఏ విభాగంలో ఖాళీలు ఉన్నాయో జిల్లా కలెక్టర్ తో చర్చించి జాబితా తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఆసుపత్రికి అవసరమైన ఫెసిలిటేషన్ లు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. పిజి విద్యార్థులకు వసతీ సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రికి అవసరమైన సిబ్బంది, ఎక్వ్యూప్ మెంట్, తదితరమైన వివరాలు తెలియజేస్తే ప్రిన్సిపాల్ సెక్రటరీ తో మాట్లాడుతానన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆసుపత్రి గూర్చి సూపరింటెండెంట్ షకీలా మంత్రికి వివరించారు. మంత్రి ప్రతీ విభాగంపైనా సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని సమస్యల పరిష్కారంపై ఆయన చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పైడిశెట్టి జయంతి, సూపరింటెండెంట్ డాక్టర్ షకీలా, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటచలం, డియంహెచ్ఓ డాక్టర్ బి. మీనాక్షి, డిసిహెచాఎస్ డాక్టర్ రాజ్యలక్ష్మి, వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విజయ సాయి రెడ్డిని హెచ్చరించిన విలేఖరులు

- విజయసాయి దూషణలపై పోలీసులకు ఫిర్యాదు
- బే షరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్



**శ్రీకాళహస్తి, జూలై 18 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విజయసాయి రెడ్డి డౌన్ డౌన్, విలేకరులను బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ నినాదాలు చేస్తూ విలేకరులు ధర్నా చేపట్టారు. అనంతరం ప్రజాస్వామ్యంలో విలేకరులపై దూషిస్తున్న ఇలాంటి వ్యక్తులను రాజ్యాంగ పరంగా శిక్షించాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. తదుపరి శ్రీకాళహస్తి డిఎస్పి కార్యాలయానికి వెళ్లి విజయసాయి రెడ్డి పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సీనియర్ రిపోర్టర్స్ మాట్లాడుతూ ఓ ఉన్నత హోదాలో ఉన్న ప్రజా నాయకుడు, విజయసాయి రెడ్డి అతనిపై వస్తున్న విమర్శలను అతని పరిష్కరించుకోవాలి కానీ, ఆ వార్తలపై కథనాలు ప్రచారం చేస్తున్న విలేకరులను దూషించడం ఎంతవరకు సమంజసం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో మారువిజయసాయి రెడ్డి విలేకరులను దూషించు విధంగా మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అంటూ విజయసాయి రెడ్డి ని హెచ్చరించారు, ఏ రాజకీయ నాయకుడైన తన రాజకీయ అరంగేట్రం చేసేటప్పుడు అతను చేస్తున్న సేవలను, ఒక పత్రిక విలేకరులు మాత్రమే, వారు చేసే కార్యక్రమాలను ప్రచారం మాధ్యమాల ద్వారా, పత్రిక రూపంలో, ప్రజలకు చూపిస్తారని, ఏ రాజకీయ నాయకుడిని అయినా ఉన్నత స్థాయికి తీసుకు పోవడంలో పత్రిక విలేకరుల హస్తం ఉందని, అలాంటి పత్రిక విలేకరులను, రాజకీయ నాయకుల అంతరంగ విషయంలో వచ్చిన విమర్శలపై కథనాలు రాస్తున్న విలేకరులను దూషిస్తూ మాట్లాడడం సమంజసం కాదని, ఇలా మరో మారు విజయసాయి రెడ్డి విలేకరులను దూషిస్తూ మాట్లాడితే రాష్ట్రంలోని విలేకరుల అంతా ఒక్కటై విజయసాయి రెడ్డికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సభ్యులు తదితర విలేకరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం



**శ్రీకాళహస్తి, జూలై 18 (నిఘా న్యూస్):** జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ ప్రారంభించిన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ జూలై 18 నుండి 28 వరకు బాధ్యతగా తీసుకుని కష్టపడి పని చేయాలని సూచించారు. కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్త కి పార్టీ అధిష్టానం వద్ద నేరుగా గుర్తింపు వచ్చే కార్యక్రమంను క్షేత్ర స్థాయి కార్యకర్తలు ఉపయోగించుకోవాలని కోరారు. పార్టీ అధికారంలో ఉండటంతో ఉస్తాహంగా పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు చేసి జిల్లా లోనే అధిక సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం నాయకులు, జనసైనికులు, వీరమహిళలు సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటి రాజకీయ పార్టీ కార్యకర్తల క్షేమం ఆలోచించి ప్రమాద భీమా ఐదు లక్షలు, ఏక్సిడెంటల్ భీమా 50 వేలు అందిస్తున్నది జనసేన పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ సభ్యులు మండల అధ్యక్షులు నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

# రుణమాఫీ దేశ చరిత్రలో నిలుస్తుంది



## రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి

**మనోహరాబాద్, జులై 18 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే నిలిచిపోతుందని రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి తెలిపారు. మనోహరాబాద్ లో రైతు వేదిక వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు రుణమాఫీపై జరిగిన టెలికాన్ఫరెన్ లో వారు పాల్గొని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిల సందేశాలను రైతుల సమక్షంలో విన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండుసార్లు రుణమాఫీ చేసిందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రుణమాఫీని నాలుగేళ్లు విడతల వారీగా అసంపూర్తిగా పంపిణీ చేసిందని గుర్తు చేస్తూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రెండు లక్షల రుణమాఫీ చేయడం రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని అన్నారు. రైతు రుణమాఫీ పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి మండల వ్యవసాయ అధికారి స్రవంతి తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఎంపిటీసీ కృష్ణ గౌడ్ మండల మైనార్టీ అధ్యక్షులు జావేద్ మాజీ వైసీ ఎంపిపి విఠల్ రెడ్డి మనోహరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లారెడ్డి మండలంలోని మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు రైతులు పాల్గొన్నారు రుణమాఫీతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రతిభావంతులకు పురస్కారాలు

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్



**డోర్నకల్, జూలై 18 (నిఘా న్యూస్):** విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నంత విద్య అభ్యసించాలని, బ్రిలియంట్ హై స్కూల్ లో నూతన తరగతి గదులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రభుత్వం విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్. గురువారం మున్సిపల్ కేంద్రంలోని బిలియన్ స్కూల్లో చదివిన స్వచ్ఛత కు మెడికల్ సీటు. వినీత్ కు ఐఐటి, ఇంజనీరింగ్ సీటు సాధించడంతో, స్కూల్ కరస్పాండెంట్ అప్పారావు అభినందించి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల ప్రోత్సాహంగా ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివితే విజయాలు సొంతమవుతాయని చిన్న వయస్సు నుండి పరిజ్ఞానం పెంపొదించే దిశగా ఉపాధ్యాయులు చెప్పిన విధంగా విద్యార్థులు పాల్గొన్నారు. నడుచుకోవాలని ఆణిముత్యాలను వెలుగుదీస్తున్న బ్రిలియెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ వంకంతుల అప్పారావును అభినందించారు. అదేవిధంగా బ్రిలియంట్ స్కూల్లో మెడికల్ సీటు సాధించిన స్వచ్ఛతను ఇంజనీరింగ్ సీటు సాధించిన వినీత్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.

# ఇరిగేషన్ శాఖపై ఎమ్మెల్యే సమీక్ష

## చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

## శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, జూలై 18 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోని గురువారం పంచాయతీరాజ్ అతిధి గృహం నందు ఇరిగేషన్ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే. రాబోయే వర్షాకాలంలో గ్రామాలలో గల చెరువుల రక్షణకు ప్రణాళికలు రూపొందించాలని, చెరువు కట్టల అభివృద్ధికి ప్రణాళికల రూపొందించాలని ఆదేశించిన ఎమ్మెల్యే. మల్లెమడుగు, ఎస్ఎస్ కెనాల్,బాలాజీ రిజర్వాయర్ల ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్తులో త్వరతగాతిన వాటిని పూర్తి చేయగలిగే ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు.

# అక్రమ ఇసుక లారీ సీజ్ చేసిన ఎస్ఐ సంధ్య



**మధిర, జులై 18 (నిఘా న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ మొగులూరు, కంచికచర్ల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణలోని ఖమ్మంకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని గురువారం మధిర వైయస్సార్ సర్కిల్ ప్రాంతంలో టౌన్ ఎస్ఐ సంధ్య సీజ్ చేసి కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఏపీ 26 డీజే 0269 నంబర్ గల లారీలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టుబడిందన్నారు.డ్రైవర్ ఎస్.కె మహమ్మద్ ఫకీర్ అనే వ్యక్తిపై 318(4)బీఎన్ఎస్ కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్ఐ సంధ్య తెలిపారు.అలాగే ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.

# అక్రమ నిర్మాణాలపై.. ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు

## తక్షణమే చర్యలు తీసుకోవాలి

## కార్పొరేటర్ సాగర్ గౌడ్ డిమాండ్



**బండ్లగూడ జాగిర్, జులై 18 (నిఘా న్యూస్):** అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టినట్టు వ్యవహరిస్తున్నారని 20 కార్పొరేటర్ సాగర్ గౌడ్ అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జి.ఆర్.కె ఫంక్షన్ హాల్,మధుర బార్ పక్కన సర్వే నెంబర్ 60,70 లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం జరుగుతుందని అధికారులకు ఫిర్యాదు చేసిన పెడచెవిన పెడుతున్నారని ఆయన విమర్శించారు. లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన కార్పొరేషన్ అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆయన విమర్శలు గుప్పించారు. తక్షణమే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అడ్డగూడూరులో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



**అడ్డగూడూరు, జులై 18 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద మాజీ మంత్రి ,సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డగూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అద్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణసంచా కాల్చి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి మాజి మండల గ్రంధాలయ అధ్యక్షులు పాశం విష్ణువర్ధన్ పోగుల నర్సిరెడ్డి బాబు మహాజన్ గజ్జెల్లి రవి తాళ్లపెల్లి కృష్ణ బాలెంల అయోధ్య పయ్యావుల రమేష్, గూడెపు నరేష్, బాలెంల పరశురాములు గూడెపు పరమేశ్ చిత్తలూరి నరేష్, నవీన్ మందుల కిరణ్ బాలెంల మల్లేష్ నవీన్ బాస్కర్ రెడ్డి బాలెంల బాబు బాలెంల రామకృష్ణ బాలెంల నర్సయ్య, వరిగడ్డి లోకేష్, బోడ చింటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి



ధర్మపురి, జులై 18 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం చామనపల్లి గ్రామానికి చెందిన మైలారం రాకేష్ (30) బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో తన ద్విచక్ర వాహనంపై చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలోని తన అత్తగారి ఇంటికి వెళ్తుండగా చామనపల్లి గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన మంచినీళ్ళ రాజేందర్ తన ద్విచక్ర వాహనంపై అతివేగంగా,అజాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ వచ్చి రాకేష్ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ సంఘటనలో రాకేష్ కింద పడగా అతడి తలకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రాకేష్ ను చికిత్స కోసం కరీంనగర్ కు తరలిస్తుండగా ఆసుపత్రికి చేరుకునేసరికి మృతి చెందాడు. ఈ మేరకు రాకేష్ భార్య స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

### పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి





**పాలకుర్తి, జూలై 18 (నిఘా న్యూస్):** వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి. ఎస్ ఐ లింగారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్ లో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంతరం స్కూల్ లో విద్యార్థుల చదువు ఆటలు వసతులపై యాజమాన్యంతో చర్చించారు, ఆన్లైన్ గేమింగ్ క్రైమ్ నేరాలపై విద్యార్థులు ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు, స్కూల్ లో పనిచేసే బస్సు డ్రైవర్ల తో మాట్లాడి మహిళలతో విద్యార్థులతో ఎలా ప్రవర్తించాలి అనే దానిపై వివరించారు, బస్సుల ఫిట్ నెస్ గురించి అడిగి తెలుసుకున్నారు, అలాగే సీసీ కెమెరాల పని తీరుపై పనితీరును అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ యాకయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సెంట్ ఆగ్నెస్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు



**డోర్నకల్, జూలై 18 (నిఘా న్యూస్):** మున్సిపల్ కేంద్రంలో సెయింట్ ఆగ్నెస్ హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యూకేజీ టు ఫస్ట్ క్లాస్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం తాసిల్దార్ కృష్ణవేణి. సిఐ ఉపేంద్ర రావు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డిఎస్ జగదీష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ తాళ్లూరి హనుమ మాదా శ్రీనివాస్ కౌన్సిలర్ పోటు జనార్దన్ రావు. రెవరెండ్ ఫాదర్ ప్రవీణ్, రెవరెండ్ ఫాదర్ ప్రకాష్ కరస్పాండెంట్, పసలా ఆంటోనీ ప్రిన్సిపల్ హెలెన్ రాణి టీచర్స్ మేరీ సుగంధ, గీత, నవీన్ మోహన్ రాజ్ విజయ్ నాగరాజ్ సుసిరాజ్ సఫియా సురేందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి



**తాండూరు, జులై 18 (నిఘా న్యూస్):** రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి వెల్లడించారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ సంబరాలలో భాగంగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి బషీరాబాద్ మండల కేంద్రానికి పర్యటించారు. బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం వలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విడతలవారీగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు . మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల యూనిట్ల వరకు ఇండ్లకు ఉచిత విద్యుత్ సరఫరా, రెండు లక్షల రూపాయల వరకు రైతులకు ఏకకాలం రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని సభాముఖంగా ప్రజలకు భరోసా కల్పించారు. బషీరాబాద్ మండలంలో రైతులతో పండుగ వాతావరణం నెలకొంది. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీసి, అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కల్వకుంట్ల కే. చంద్రశేఖర్ రావుకే దక్కిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, వైస్ చైర్మన్ చందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, రాకేష్ మహారాజ్, రోహిత్ మహారాజ్, తహసీల్దార్ వై. వెంకటేష్, మండల స్థాయి వ్యవసాయ అధికారులు మండల పరిధిలోని రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ నూతన కార్యవర్గం



### ముఖ్యఅతిథిగా హాజరైన మల్కాజిగిరి ఎంపీ ఈటల

**హబ్సిగూడ, జూలై 18 (నిఘా న్యూస్):** రామంతపూర్ లో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి టెంపుల్ ట్రస్ట్ నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం చాలా గొప్ప పేరున్న దేవాలయమని, ఇంత గొప్ప క్రమశిక్షణ, ఐక్యత ఎక్కడ చూడలేదని,నూతన కార్యవర్గంలోని సభ్యులందరూ గొప్పగా విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. సంఘంలో ప్రజలలో మంచి స్థానం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అమెరికాలో స్థిరపడ్డ వారు ఎక్కువ వైశ్యులే ఉన్నారని పేర్కొన్నారు. సంపదకు కొదవలేని వారు, దాతృత్వానికి కొదవలేని వారు మీరు, మనకంటే చిన్నగా బ్రతికి ఇబ్బందులు పడుతున్న వారికి మీ ట్రస్ట్ ఏదైతే పని చేస్తుందో అది మరింత ఎఫెక్టివ్ గా పని చేయాలని సూచించారు.ఏ పదవిని అలంకరించామనేది కాదు ఎంతమంది ప్రజల చేత మంచోడు అనిపించుకునేదే నా అభిప్రాయం. నేను ఎన్నోసార్లు చెప్తుంటాను ఫ్లెక్సీలు మీద కాదు ఫోటోలు ఉండాల్సింది, ప్రజల హృదయాల్లో గింత చోటు సంపాదించు కోవాలని చెప్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిఎస్ రెడ్డి, హబ్సిగూడ కార్పొరేటర్ చేతన రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం




**ఉప్పల్, జూలై 18 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం సాధ్యమని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయడానికి హర్షిస్తూ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున భాణసంచా పేల్చారు. 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి కూడా కేసీర్ రూ. 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేక పోయారని గుర్తు చేశారు. ఆగస్టు 15 లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆగస్టు లో రూ. 2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను సీఎం రేవంత్ రెడ్డి మభ్యపెట్ట లేదన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌఫిక్ ఆగిరెడ్డి చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి బజార్ జగన్నాథ్ గౌడ్ గిరిబాబు జలీల్ పాషా ,ఆగం రెడ్డి, డివిజన్ అధ్యక్షులు,బాకారం లక్ష్మణ్ ,రఫీక్ ,విజయ్ ,రాజేష్ ముదిరాజ్ ,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,లూకాస్ బొక్క సురేష్ ,ఈగ అంజి దేవి రెడ్డి నామ్ రాజ్ రెడ్డి మంచాల రఘు భాస్కర్ రెడ్డి ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,నల్లవెలి మహేష్ ముదిరాజ్ సందీప్ అలీమ్ ,మంద మురళి ,సుంకు శేఖర్ రెడ్డి ,బజార్ నవీన్ గౌడ్ ,తోకటి రాజ్ ,బాకారం అరుణ్ ,సి డి వెంకట్ ,ప్రశాంత్ రెడ్డి ,జనగామ రామకృష్ణ ,మధుసూదన్ రెడ్డి ,ఈగ రాజేష్ ,పాస్తం శ్రీరాములు, సత్యనారాయణ ,సతీష్ గౌడ్ ,షాగా శ్రీధర్ అంజయ్య గౌరిగ మహేష్ ,గీత వెంకటేష్ గుప్తా అశోక్ సచిన్ ,బూత్కూరి రాజ్ ,భాస్కర్ అలుగుల అనిల్ ఆఫ్జాల్ సత్యం అమర్ మీనం పల్లి కిషోర్ రాజేందర్ రెడ్డి అస్లాం రంగుల శేఖర్ మహిళా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్ సి సెల్, బి సెల్ నాయకులు పాల్గొన్నారు.

# అక్షయ పాత్ర రద్దు చేయాలని సిఐటియు దీక్ష





### జాతీయ రహదారిపై ర్యాలీ నిరసన

**అబ్దుల్లాపూర్ మెట్, జులై 18 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో మధ్యాహ్నం భోజన కార్మికులు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అక్షయ పాత్రను రద్దు చేయాలని నాలుగు రోజులుగా జరుగుతున్న నిరసన కార్యక్రమాలో భాగంగా దీక్ష అనంతరం విజయవాడ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ ప్రస్తుతం మధ్యాహ్న భోజన కార్మికులు వంటలు చేసి పెడుతున్నా నెలల తరబడి బిల్లు రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. హై స్కూల్ 9,10వ తరగతి పిల్లలకు గుడ్ల పైసలు 8 నెలలుగా పెండింగ్లో ఉన్నాయని అలాగే మెస్ బిల్లులు, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 2 వేల వేతనం పెండింగ్ లోనే ఉన్నాయని అన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ నుండి రావాల్సిన వేతనాలు బకాయిలు ఉన్నాయని ఇవే కాకుండా వంట చేసి పెడుతున్న కార్మికులకి ఎటువంటి సౌకర్యాలు ప్రభుత్వం నుంచి కల్పించలేదు. వంట సామాన్లు, గ్యాస్ ,కట్టెలు, మంచినీళ్లు ,, వంట రూమ్ లేకుండా నాన్న అవస్థలు పడుతూ బడి పిల్లలకు వంట చేసి పెడుతుంటే ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్మికులను తీసివేసి స్వచ్ఛంద సంస్థ అక్షయపాత్రకు ఇవ్వాలని ప్రయత్నం చేస్తుంది. 23 సంవత్సరాలుగా పిల్లలకు సేవ చేస్తూ ఎటువంటి లాభాలకు ఆశపడకుండా వండి పెడుతున్న వీరిని నిర్లక్ష్యంగా తొలగించి రోడ్డున పడేయాలని చూస్తున్న ఈ ప్రభుత్వం అక్షయపాత్రను వెనక్కి తీసుకునేంత వరకు పెండింగ్ బిల్లులు ఇచ్చేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలని ఉధృతం చేసి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు భాస్కర్, సిఐటియు నాయకులు మండల సత్యనారాయణ గుండె శివ కుమార్, మధ్యాహ్న భోజన కార్మికులు స్వరూప యాదమ్మ ,గీత ,లలిత, రుక్కు భాయ్ లక్ష్మమ్మ, నవనీత జ్యోతి, అనిత వెంకటమ్మ బాలమ్మ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో రుణమాఫీ సంబరాలు



**ధర్మపురి, జూలై 18 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఏక కాలంలో లక్షలోపు రైతు రుణాలను మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతులు,నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రూప్లానాయక్,వైస్ చైర్మన్ లింగయ్య, డైరెక్టర్ కాంపెల్లి రాజేశం,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి,సీనియర్ నాయకులు పాలకుర్తి రాజేశం,కాడే సూర్యనారాయణ,దేవి జనార్దన్,కొత్త నర్సింహులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి 25 లక్షల విరాళం




**బాలాపూర్, జూలై 18 (నిఘా న్యూస్):** టీచర్స్ కాలనీలో శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి శ్రీ అభయ అయ్యప్ప స్వామి సేవా సమితి 25 లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించి మొదటి విడతగా ఐదు లక్షల రూపాయలు అందజేశారు. శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠంలో జరిగిన సమావేశంలో పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు మెళ్ళూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో విరాళం ప్రకటించారు. మిగతా డబ్బులు ప్రతి నెలా ఐదు లక్షలు గా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, పీఠం సభ్యులు రవీందర్ రెడ్డి, నరసింహా రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఆదిత్య శర్మ, రామిడి నర్సిరెడ్డి, సైదులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిరన్న దేవాలయ హుండీ లెక్కింపు



**వరంగల్, జులై 18 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని కరీమాబాదులో జరిగినటు వంటి తొలి ఏకాదశి సందర్భంగా కరీమాబాద్ ప్రాంతంలో నిర్వహించిన శ్రీ బీరన్న స్వామి బోనాల ఉత్సవంలో ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీలో భక్తులు వేసిన కట్న కానుకలు గురువారం గుడి ఆవరణంలో హుండీ లెక్కించడం జరిగినది. గత సంవత్సరానికి కంటే ఈ సంవత్సరం ఎక్కువగానే కానుకలు వచ్చాయని కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం లెక్కింపబడ్డ కానుకలు 61,753 రూపాయలు, వెండి, బంగారం, కరెన్సీ వచ్చాయని తెలిపారు. ఆలయం ముందు ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు వేయించిన దాత కోరే చంద్రమౌళి నాగమయ్య గుడికి స్లాబు వేయించిన దాత బండారి రాజేశ్వర్ ఎల్లమ్మ గుడిలో గ్రానైట్స్ వేయించిన దయ్యాల కిరణ్ బ్రదర్స్ దాతలుగా నిలిచారు. వీరికి కుల సంఘం అధ్యక్షులు కోరే సదానందం ఆధ్వర్యంలో ఆలయంలో వీరికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు దయ్యాల పురుషోత్తం, మండల రాజు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, జులై 18 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకం పెద్దపల్లి జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీ పథకంలో ఏ ఒక్క రైతు కూడా వంచించబడకుండా ఉండాలనే ఉద్దేశంతో కఠినమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతుల సమస్యలు, ఫిర్యాదులను నమోదు చేయడానికి ప్రత్యేకంగా 18005995459 టోల్ ఫ్రీ నెంబర్‌తో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కలెక్టర్, రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించడానికి బ్యాంకర్ల సహకారం కావాలన్నారు. బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు కలిసి ఈ పథకం విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు.




**నియోజకవర్గంలోని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లికి చెందిన దుర్గం రాజ్ కుమార్ అను వ్యక్తి తన మొబైల్ ఎక్కడో పోగొట్టుకున్నాడు. దీంతో ధర్మారం పోలీస్ స్టేషన్ లో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు దరఖాస్తు సమర్పించాడు. పోలీసులు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా మొబైల్ ఫోన్ ను గుర్తించారు. గురువారం బాధితుడు దుర్గం రాజ్ కుమార్ కు ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ మొబైల్ ఫోన్ ను అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు ధన్యవాదములు తెలిపారు.**

*–ధర్మపురి, జులై 18 (నిఘా న్యూస్):*

# తెలంగాణలో వ్యవసాయం పండుగ కావాలి

- బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులకు కష్టాలు
- మంత్రి దామోదర రాజనర్సింహ





**సంగారెడ్డి, జులై 18 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే ప్రదాన లక్ష్యంగా పనిచేస్తుందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం ఆందోల్ నియోజక వర్గం డా కూరు గ్రామం రైతు రుణమాఫీ సంబరాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట చరిత్రలో నిలిచి పోయే రోజు ఈ రోజు అని తెలిపారు. అన్నదాతల కళ్ళల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2 లక్షలు ఏక కాలం రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవడం గొప్ప నిర్ణయమని తెలిపారు. గత ప్రభుత్వం 19 ఏండ్లు అధికారం లో ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేయలేక పో యిందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ - 2024 నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ డాకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు వేదిక జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలసి మాట్లాడారు. కాన్ఫరెన్స్ ద్వారా డాకూరు గ్రామం లోనీ రైతులు శివయ్య, లక్ష్మమ్మలు ముఖ్యమంత్రి మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. పేద రైతుల అభివృద్ధి పలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం పేర్కొన్నారు. సుమారు 51 వేల ఖాతాలు, 48 వేల కుటుంబాలకు రుణమాఫీ తో లబ్ధి చేకూరనుందన్నారు. అందులో నియోజకవర్గంలో 20వేల పైచిలుకు రైతులకు 107 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్. జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి అంబికా సోనీ, జడ్పీసీఈఓ జానకిరాంరెడ్డి. ఆర్ డి ఓ పాండు, వ్యవసాయధికారులు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**అడ్డగూడూరు, జూలై 18 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారము రైతులకు రెండు లక్షల రుణమాఫీ లో భాగంగా గురువారం నాడు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్ , కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయలు ఇస్తామని మొదటి విడుతగ లక్ష రుణమాఫీ చేసిందన్నారు. అనంతరం రైతు రుణమాఫీ సందర్భంగా రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి మండల జడ్పిసి కొమ్ము సత్యనారాయణ మాజీ సర్పంచ్ జోజి కురాకుల యాదగిరి వల్లంబట్ల రవీందర్, బాలెంల సాగర్, బోడ యాదగిరి,మంటిపల్లి గంగయ్య, బాలెంల సురేష్, కడారి యాదగిరి బైల్క వెంకన్న వ్యవసాయ శాఖ అధికారులు రైతులు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్



**వేములవాడ, జూలై 18 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోటు హూస్సెన్ అన్నారు. గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోటు హూస్సెన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు ముందుగా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను జిల్లా కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను,విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ఎస్టి ప్రజలకు తమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, విద్యా శాఖ,వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఎక్సైజ్, డి.అర్.డి. ఓ.పంచాయతీ, శాఖల అధికారులు, రుణాల పై లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోటు హూస్సెన్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేసేందుకు ఎస్టి కమిషన్ పనిచేస్తుందని గిరిజనులకు ఇబ్బందులు కలిగితే ఎంత వారినైనా శిక్షించే అధికారం కమిషన్ కు ఉందని అన్నారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు గ్రామ స్థాయిలో మండల స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఇక నుంచి కమిషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తుందని, దేశవ్యాప్తంగా వ్యక్తిగతంగా పర్యటిస్తూ గిరిజనుల జీవితాలు పురోగతి కలిగించేందుకు కృషి చేస్తామని అన్నారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల స్థితిగతులపై సమీక్షించిన కమిషన్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుందని, అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులు కింది స్థాయిలో చేసుకోవాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖపై సమీక్షిస్తూ గిరిజనులు అధికంగా ఉన్న గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం అవసరమైన ట్రైనింగులు,గ్రామీణ యోజన పథకం కింద చేపట్టాలని సూచించారు. గిరిజనులకు హక్కుగా రావాల్సిన పోడు పట్టా భూములు అర్హత మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహించి పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అనంతరం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జిల్లా అధికారులు, ఉద్యోగులు,వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్ధన్ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్,రాజేశ్వర్ ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటాం

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్



**డోర్నకల్, జూలై 18 (నిఘా న్యూస్):** శాసనసభ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రైతు రుణమాఫీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి మాట నిలబెట్టుకున్న అపర భగీరధుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి , రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మండలంలోని రైతుల అద్వర్యంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించిన . ఈ సందర్భంగా రామచంద్ర నాయక్ మాట్లాడుతూ నీళ్లు నిధులు నియమాల సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు బీఆర్ఎస్ నాయకులు దోపిడీ చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన రెండు లక్షల రైతు రుణమాఫీ మాట నిలబెట్టుకున్నాడు. రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి పై సవాల్ చేసి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరిష్ రావు కు తెలంగాణ పౌరుషం ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న మండల అధ్యక్షుడు డిఎస్ జగదీష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు కాలా సుమీర్ చంద్ జైన్ మాదా శ్రీనివాస్ తాల్లూరి హనుమ ఎల్లావుల హరికృష్ణ శ్రీలం శ్రీనివాస్ ఖాదర్ బాబా ఆంగోత్ వెంకన్న పగిడి పాల వెంకన్న గండి బాబు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకే విడతలో 31 వేల కోట్ల రుణ మాఫీ

- దేశంలోనే చారిత్రాత్మకం రైతు రుణమాఫీ
- రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం, జూలై 17 (నిఘా న్యూస్):** దేశంలోనే మొట్టమొదటిసారిగా రైతుల సంక్షేమం కోసం ఒకే విడతలో 31 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా రైతు రుణమాఫీ ప్రక్రియలో మొదటి విడతలో లక్ష రూపాయలలోపు రుణాలను మాఫీ చేసిన సందర్భంగా గురువారం సాయంత్రం జిన్నారం మండలం సోలక్ పల్లి గ్రామ పరిధిలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సంబరాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రుణమాఫీ పొందిన రైతులకు మిఠాయిలు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీకి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 31 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఆగస్టు నెలాఖరులోపు రెండు లక్షల రూపాయల లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తోందని తెలిపారు. మొదట విడతలో పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు క్లస్టర్ల పరిధిలోని 2843 రైతులకు లక్ష రూపాయల రూపు రుణాలు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం మధు, గాలి అనిల్ కుమార్, ప్రభాకర్, రవీందర్ గౌడ్, విజయ్ కుమార్, వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, వ్యవసాయ శాఖ అధికారులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు తోనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం



**బాల్కొండ, జూలై 18 (నిఘా న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో నేడు ఏర్గట్ల మండల కేంద్రంలో ని జెడ్ పి హెచ్ ఎస్ ఏర్గట్ల పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో పి ఆర్ టి యు ఎల్లప్పుడూ ముందుంటుందని ఇప్పటి వరకు అనేక సమస్యలను పరిష్కరించిన ఘనత పిఆర్ టి యు దే అని అన్నారు. 317జీ ఓ బాధితులను స్వంత జిల్లా లకు తీసుకొస్తామని,2003 డీ ఎస్ సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ని ఇప్పిస్తామని, అలాగే సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయిస్తామని,ప్రతి ప్రాథమిక పాఠశాల కు ఒక పిఎస్ హెచ్ఎం పోస్టుల ద్వారా ఎస్ జి టి ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని, బదిలీ అయిన ఎస్ జి టి ఉపాధ్యాయులని వెంటనే రిలీవ్ అయ్యేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి,ఆర్మూర్ డివిజన్ ఇంచార్జి లక్ష్మణ్ పటేల్ మండల మాజీ అధ్యక్షులు శేర్ల శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు దాశెందర్,గాటాడి భాస్కర్,కార్యదర్శి సుధాకర్,జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మండల బాధ్యులు సురేష్,పవన్ మరియు మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకా నగర్ లో వ్యక్తి ఆత్మహత్య



**ఉప్పల్, జూలై 18 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ లో ఓ వ్యక్తి సూసైడ్ చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై కోటేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రోళ్ల రాజు(33) కళ్యాణి ఇద్దరు దంపతులు చిలకానగర్ లో నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం విగ్నేష్ (7), రోహిత్(4), రాజు పనిచేయకుండా రోజు మందు తాగుతాడని ఆదివారం భార్యాభర్తలకు గొడవ జరగడంతో భార్య తన పుట్టింటికి వెళ్ళింది, గురువారం మద్యం తాగి సుమారు 6 గంటల సమయంలో తన ఇంట్లో చీరతో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రుణమాఫీతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లినియోజకవర్గ ఇన్చార్జ్ ఝూన్సి రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి, జూలై 18 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తా వద్ద ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.ఇంచార్జి ఝూన్సీ రెడ్డి, అనంతరం రైతులు ఏర్పాటు చేసిన ఎడ్ల బండిపై రైతు సేవా సమితి ఆఫీస్ కు బయలుదేరారు. పాలకుర్తి రైతు వేదికలో వ్యవసాయ శాఖ పాలకుర్తి డివిజన్ సహాయ సంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకీస్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి 31 వేల కోట్ల రుణమాఫీకి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో రైతులు సుభిక్షంగా లేరని, అప్పుల ఊబిలో కూరుకుపోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో మూడు విడతలుగా చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని అన్నారు. పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు నెలల్లనే రైతులకు రుణ విముక్తి కలిగించి ఆదుకున్నదని తెలిపారు. 2022లో వరంగల్ లో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బహిరంగ సభలో రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ పాల్గొని రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని తెలిపారు. ఆగస్టు 15 నాటికి రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు నెలకు 7 వేల కోట్ల వడ్డీ భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు. ఆరోగ్యారంటీలో మహాలక్ష్మి పథకంలో గ్యాస్ లో జిల్లాలో 77 వేల మంది, గృహ జ్యోతిలో జిల్లాలో 80 వేల మంది లబ్ధి పొందడంతో పాటు లక్షలాదిమంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి విడత లక్ష రుణమాఫీలో పాలకుర్తి నియోజకవర్గం లో 13,945 మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 80 కోట్ల 66 లక్షల రూపాయలను జమ చేసిందని తెలిపారు. రుణమాఫీ సందర్భంగా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొల్పే విధంగా రైతులు సంబరాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి, మండల ప్రత్యేక అధికారి మొగులప్ప, సీఈవో అనిల్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, కుమార్, భాస్కర్, కృష్ణమూర్తి, రవీందర్ రావుతో పాటు ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# పెద్దవాగు వరద ఉధృతిపై ప్రజలను అప్రమత్తం చేయండి

**అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం**

**భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు ఫోన్**



**అశ్వారావుపేట, జులై 18(నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువ భాగం, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందని,ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు స్వయంగా ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నారాయణపురం, ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.ఆంధ్రా పరిధి కూడా ఉండడంతో అక్కడి ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని, పెద్దవాగు వరద ఉధృతితో ఎక్కడా ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్ఎంపీలు డాక్టర్ పేరును తగిలించుకోవద్దు

- ఇతరుల పేర్లతో క్లినిక్‌లను నడపవద్దు
- వైద్యం చేస్తూ పోలీసులకు పట్టుబడుతున్న ఆర్ఎంపీలు



**అంబర్‌పేట, జూలై 18(నిఘా న్యూస్):** అర్హత లేకున్నా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలపై ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటుండగా, ఇదే అదనుగా మరో పక్క కేసు నమోదైన ఆర్ఎంపిలకు 41 సీఆర్పీసీ నోటీసులు ఇచ్చేందుకు స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులు అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అర్హత లేకుండా ఆర్ఎంపీలు రోగులకు వైద్యం చేయకూడదని వైద్య, ఆరోగ్యశాఖ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్-2010 ప్రకారం ప్రథమ చికిత్స చేసే ఆర్ఎంపీలు తమ పేరు ముందు డాక్టర్ అని పెట్టుకోకూడదని వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశించింది. ఆర్ఎంపీలు తమ చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డులపై ఫస్ట్ అయిడ్ సెంటర్ లేదా ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే ప్రదర్శించాలని,క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హోం, మెడికల్ సెంటర్ లేదా మరే ఇతర పేర్లతో సూచిక బోర్డులను ప్రదర్శించరాదని పేర్కొంది. ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అయితే ఈస్ట్ జోన్ పరిధిలో కొంతమంది ఆర్ఎంపీలు మురికివాడ బస్తీలలో ఆస్పత్రులను తెరిచి రోగులకు వైద్యం అందిస్తున్నారు. నిబంధనలు విధంగా కొంతమంది ఆర్ఎంపీలు స్వయంగా రోగ నిర్ధారణ చేసి మందులు ఇవ్వడం, ఇంజెక్షన్లు చేయడం వంటివి చేస్తున్నారు. అలాగే వైద్య,ఆరోగ్యశాఖ ఆదేశాలను తుంగలో తొక్కి ఆర్ఎంపీలు రోగులకు వైద్యం చేయడం మందుల చీటీని (ప్రిస్క్రిప్షన్) రాయడం, ఆసుపత్రిలో రోగులకు సెలైన్ బాటిల్స్ ఎక్కించడం చేస్తున్నారు. సదరు ఆర్ఎంపీల వైద్యం వల్ల కొందరు రోగులు మృతి చెందినట్లు వైద్య ఆరోగ్య శాఖకు, పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. దీనిని సీరియస్ గా తీసుకున్న ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు అంబర్ పేట్, కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్హత లేకుండా వైద్యం చేస్తున్న పలువురు ఆర్ఎంపీలను అరెస్టు చేసి స్థానిక లాండ్ ఆర్డర్ పోలీసులకు అప్పగించారు. అయితే ఈ కేసుల్లో లా అండ్ ఆర్డర్ పోలీసులు సదరు ఆర్ఎంపీలకు 41 సీఆర్పీసీ నోటీసులు ఇవ్వాల్సి ఉంటుంది. ఇదే అదనుగా ఆయా సెక్టార్లకు చెందిన అధికారులు నోటీసులు ఇవ్వడానికి ఆర్ఎంపీల నుండి భారీగా డబ్బులు దండుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఆరు నెలల వ్యవధిలో ఒకరిద్దరు ఆర్ఎంపీలను రెండుసార్లు అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు కేసు నమోదు చేసి వారిని స్థానిక లాండ్ ఆర్డర్ పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. కొంతమంది పైరవీకారుల సహకారంతో లావాదేవీలు నడిపించినట్లు తెలిసింది.

## మండల కేంద్రంలో రుణమాఫీ ఫిర్యాదుల సెంటర్లు



- రైతులు తొందర పడకుండా అధికారులకు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ మను చౌదరి



**సిద్దిపేట, జూలై 18 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతురుణమాఫీ ప్రక్రియ గురువారం నుండి మొదటి విడతగా లక్ష రూపాయల లోపు ఉన్న రైతు ఋణాల మాఫీ ప్రక్రియ శరవేగంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎమ్ మను చౌదరి బ్యాంకు అధికారులను ఆదేశించారు.గురువారం సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాలోని వివిధ బ్యాంకు అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పరిధిలో యాభై మూడు బ్యాంకుల్లో నూట ఇరవై ఎనిమిది మంది రైతుల ఖాతాల్లో లక్ష రూపాయల రుణ మాఫీ అవుతుందని అన్నారు. డిసెంబర్ 2018నుండి 2023వరకు ఈ మధ్యలో తీసుకున్న రైతులకు మొదటి విడతగా లక్ష రూపాయల ఋణాలు మాత్రమే వర్తిస్తుందిని రైతులు తొందర పడకూడదని, జిల్లాలో ఉన్న ప్రతి మండల కేంద్రాలలో ఫిర్యాదుల పరిష్కారం కేంద్రాన్ని ఏర్పాటు చెస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కేంద్రంలల్లో వ్యవసాయ శాఖ అధికారులు ఏఓ, ఏఈఓ లు ఉంటారని, రైతులకు కావలసిన ప్రభుత్వ మార్గదర్శకాల వివరాలను అందిస్తారు తెలిపారు. రైతులు తొందరపడకుండా అధికారులకు సహకరించాలని కోరినారు. ప్రతి మండల కేంద్రంలో రైతులు తమ ఇబ్బందులను ఫిర్యాదు చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. అధికారులందరు సమన్వయం పాటించి రైతుల రుణమాఫీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఏఓ మహేష్, యుబిఐ, ఎపిజీవిబి ఆర్ ఎంలు వికాస్ ఉదయ్ కిరణ్, మెదక్ డిసిసిబి డిజిఎం విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



వన మహోత్సవంలో భాగంగా బీజేఎంసి అప్ప జంక్షన్ వద్ద ఉన్న తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. బీజేఎంసి మేయర్ లతా గౌడ్ అడిషనల్ ఎస్పీ కే.ఆర్.కే.ప్రసాద్ రావు అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్ మహేష్ లతో కలసి మొక్కలను నాటి నీళ్ళు పోశారు.

– రాజేంద్రనగర్, జులై 18 (నిఘా న్యూస్):

## ప్రజా పాలన దరఖాస్తుల్లో సవరణలు

**వినియోగించుకోవాలని కోరిన కమిషనర్ దండు శ్రీను**




**నాగార్జునసాగర్, జూలై 18 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నందికొండ మున్సిపాలిటీ కార్యాలయం నందు ప్రజాపాలన దరఖాస్తుల నందు సవరణలు చేయటం జరుగుతుందని, ఇందులో భాగముగా నందికొండ నందు పిపి సేవా కేంద్రం ఏర్పాటు చేయనైనది కావున ప్రజలందరూ మీకు ఎటువంటి సవరణలు అవసరమైన కార్యాలయము నందు ఏర్పాటు చేసిన పిపి సేవ కేంద్రమునకు వచ్చి సవరణలు (గ్యాస్ కనెక్షన్ కరెంట్ రేషన్ కార్డ్ నెంబర్ మొబైల్ నెం.) చేసుకోవాలని నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను తెలిపారు.

## పీర్జాదిగూడ మేయర్‌పై అవిశ్వాసం



**మేడిపల్లి, జూలై 18 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్ కు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 19 మంది కార్పొరేటర్ల బృందం నగర మేయర్ పై అవిశ్వాస తీర్మాన నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డిలతో పాటు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## 15వ మాన్‌సూన్... రెగట్టాలో అగ్రస్థానానికి ఏకలవ్య బాథమ్



**హైదరాబాద్, జులై 18 (నిఘా న్యూస్):** హుస్సేన్ సాగర్ వేదికగా 15వ మాన్‌సూన్ రెగట్టా పోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. నాలుగో రోజు గురువారం అన్ని విభాగాల్లో రెండేసి రౌండ్ల రేసులు నిర్వహించారు. ఐఎల్‌సీఏ 4 బాలుర విభాగంలో మధ్యప్రదేశ్‌కు చెందిన ఏకలవ్య బాతం కొన్ని అద్భుతమైన ఫినిషింగ్‌లతో ఫ్లీట్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. టీఎన్‌సీ మైసూర్‌కు చెందిన కృష్ణ దివాకర్‌ను 3వ స్థానానికి,మధ్యప్రదేశ్‌కు చెందిన అక్షత్ దోహ్రేను రెండో స్థానానికి నెట్టేశాడు. మరోవైపు అండర్ 16 ఆప్టిమిస్ట్ ఫ్లీట్ విభాగంలో తెలంగాణ కుర్రాడు గోవర్ధన్ పల్లార తన అగ్రస్థానాన్ని కొనసాగించాడు. 8, 9వ రౌండ్ రేసుల్లో 5, 6వ స్థానాల్లో నిలిచిన గోవర్ధన్ స్వర్ణ పతకం దిశగా ముందుకెళ్తున్నాడు. అయితే ఎస్‌హెచ్ బాబు ట్రోఫీని కైవసం చేసుకోవడానికి మిగిలిన రెండు రేసుల్లో అతను నిలకడ చూపాల్సి ఉంది. తెలంగాణకే చెందిన దీక్షిత 9వ రేసులో 14వ స్థానం నుంచి దూసుకొచ్చి విజయం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఓవరాల్‌గా రెండో స్థానానికి చేరుకొని గోవర్ధన్‌కు గట్టి పోటీ ఇస్తోంది. అండర్ 18 అంతర్జాతీయ 420 మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలంగాణ జోడీలు వైష్ణవి వీరవంశం-శ్రవణ్ కత్రావత్, తనుజా కామేశ్వర్-గణేష్ పీర్లట్ల తొలి రెండు స్థానాలను నిలెబ్టుకున్నారు.

## సెప్టిక్ ట్యాంక్ స్థలం కబ్జా

**స్థానికుల ఫిర్యాదుతో మేల్కొన్న అధికారులు**




**ఉప్పర్‌పల్లి, జూలై 18(నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పరపల్లిలోని వెంకటేశ్వర ఎంక్లేవ్ లో ఉన్న సుమారు 200 గజాల సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని కొందరు కబ్జాకు యాత్నించడంతో స్థానికులు రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులకు ఫిర్యాదుచేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఈ స్థలం జిహెచ్ఎంసి కి సంబంధించినదని ఫ్రీకాస్ట్ పైన బోర్డు రాశారు.అనంతరం డిసి రవికుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వ స్థలాలు పార్కులు ఎవరైనా కబ్జా చేయాలని ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు సర్కిల్ పరిధిలో ఎక్కడైనా కబ్జాలకు గురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.వాటిని పరిరక్షించి సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామాన్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి ఖదిరుల్లా ఖాన్ చైన్మన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుణ మాఫీపై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్




**అబ్దుల్లాపూర్‌మెట్, జులై 18 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీపై అబ్దుల్లాపూర్ మెట్టు రైతు వేదిక నందు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణమాఫీ పొందిన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఇందులో మండలంలోని 311 మంది రైతులకు 1,75,22 496 రూపాయలు మొదటి విడత లక్షల లోపు రుణమాఫీ చేయడం జరిగింది. రెండవ విడత , మూడవ విడతగా ఆగస్టు 15 లోపు రాష్ట్రంలోని రైతులకు 31 వేల కోట్ల రూపాయలను మాఫీ చేస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు పట్టాదారు పాసు పుస్తకం పైన రుణమాఫీ ఉంటుందని రేషన్ కార్డు ప్రామాణికం కాదని కావున రైతులు ఇబ్బంది పడవద్దని ముఖ్యమంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందరావు ఎంపీడీవో శ్రీ వాణి మండల వ్యవసాయ అధికారి పి.కవిత ఏఈఓ వి.లక్ష్మణ్ బాటసింగారం కో-ఆపరేటివ్ చైర్మన్ సిహెచ్ భరత్ కుమార్ మాజీ జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్ మాజీ సర్పంచ్ కావడి శ్రీనివాసరెడ్డి రైతులు కళ్లెం లింగారెడ్డి కోట రాంరెడ్డి జనార్దన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ముందు వరసలో కూర్చున్న ప్రభాకర్ లేచిపోవాలి

- జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌కు చేదు అనుభవం
- రుణమాఫీ సంబరాల్లో రసాభాస
- కాట శ్రీనివాస్ గౌడ్ వర్గం అభ్యంతరం
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమక్షంలో వాగ్వాదం





**పటాన్‌చెరు, జూలై 18 (నిఘా న్యూస్):** జిన్నారం మండలం సోలక్పల్లి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం రసభాసగా మారింది. కార్యక్రమంలో ఉద్రిక్త వాతావరణం, గందరగోళం చోటుచేసుకుంది. జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే సమక్షంలో ప్రోటోకాల్ విషయంలో కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుంచాల ప్రభాకర్ ముందు వరుసలో కుర్చీలో కూర్చున్నారు. దీంతో కాట శ్రీనివాస్ గౌడ్ వర్గం నాయకులు తీవ్ర అభ్యంతరం, ఆగ్రహం వ్యక్తం చేశారు. జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ ను వెంటనే కుర్చీలో నుంచి లేవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకులను ఇబ్బంది పెట్టడంతో పాటు కాంగ్రెస్ పార్టీని విమర్శించిన నీవు ఏ హోదాతో ముందు వరుసలో కూర్చున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే లేవాలని పట్టుబట్టారు. ఈ క్రమంలో నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొంత సేపు కార్యక్రమంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జోక్యంతో మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ చేసేదేమీ లేక కుర్చీలో నుంచి లేచి వెళ్లిపోయారు. ఈ వ్యవహారం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. కాగా మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ వ్యవహార శైలిపై సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com